Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కాదే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 22 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 18 - 7 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 స్థాపితం : 2015

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25లో ఏపీకి ఐదు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు



**న్యూఢిల్లీ :** కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుని వావ్ అనిపించింది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో రాష్ట్రం నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్‌తో పాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయపూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెల మూడో శనివారం నియోజకవర్గంలో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు రాష్ట్రం సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి వెల్లడించారు.

## రైళ్ల పాక్షిక రద్దు... గమ్యాల కుదింపు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కేకే లైనులో సాంకేతిక కారణాల వల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో కిరం డూల్ రైళ్లతోపాటు హిరాకుడ్, సమలేశ్వర్, ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ రైళ్లను పాక్షికంగా రద్దు చేయడంతోపాటు కొరాపుట్ వరకే నడిపిస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. విశాఖ-కిరండూల్ రాత్రి ఎక్స్‌ప్రెస్ (18515) ఈ నెల 18 వరకు విశాఖలో బయలు దేరి కొరాపుట్ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో కిరం డూల్- విశాఖ ఎక్స్ప్రెస్ ఈ నెల 17 నుంచి 19 వరకు కొరాపుట్లో బయలుదేరి విశాఖ చేరుతుంది. కొరాపుట్-కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు.

**17, 18 తేదీల్లో...**

అలాగే విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) ఈ నెల 17, 18 తేదీల్లో విశాఖలో బయలుదేరి కొరాపుట్ వరకు, తిరుగు ప్రయాణంలో ఇదే తేదీల్లో పాసింజర్ (58502) రైలు కొరాపుట్లో బయలుదేరి విశాఖ చేరుతుంది. హౌరా-జగదల్పూర్ సమలేశ్వర్ ఎక్స్ ప్రెస్ (18005) ఈ నెల 17న హౌరాలో బయలుదేరి కొరాపుట్ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో ఇదే ఎక్స్ప్రెస్ (18006) ఈ నెల 18, 19లలో కొరాపుట్లో బయలుదేరి హౌరా చేరుతుంది. కొరాపుట్-జగదల్ పూర్ మధ్య రాకపోకలను రద్దు చేశారు. రౌర్కెలా-జగదల్పూర్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ (18107) ఈ నెల 17న రౌర్కెలాలో బయలుదేరి కొరాపుట్ వరకు, తిరుగు ప్రయాణం లోని ఇంటర్సిటీ (18108) ఈ నెల 17, 18లలో కొరాపుట్లో బయలుదేరి రౌర్కెలా చేరుతుంది. ఈ సర్వీసులకు కొరాపుట్- జగదల్పూర్ మధ్య రాకపోకలు రద్దు చేశారు. భువనేశ్వర్-జగదల్పూర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ (18447) ఈ నెల 17న భువనేశ్వర్ బయలుదేరి కొరాపుట్ వరకు, తిరుగు ప్రయాణంలో ఇదే ఎక్స్ప్రెస్ (18448) ఈ నెల 17, 18లలో కొరాపుట్ నుంచి బయలుదేరి భువనేశ్వర్ చేరుతుంది. ఈ సర్వీసులకు కొరాపుట్ జగదల్పూర్ మధ్య రాకపోకలు రద్దు చేసినట్లు డీసీఎం పేర్కొన్నారు.


## తిరుపతిలో విషాదం.. బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న కుటుంబం!



**తిరుపతి, (రాజధాని వార్తలు):** జిల్లాలో ఘోర విషాద ఘటన వెలుగు చూసింది. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మద్దినాయనపల్లి పంచాయతీ పెద్ద హరిజనవాడలో ఓ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది.

కుటుంబసభ్యులు నలుగురు ఒకేసారి బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వారంతా బావిలోకి దూకడాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే అప్పటికే నలుగురిలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. తల్లి హేమలత, చిన్న పాప తేజశ్రీ మృతదేహాలను బయటకు తెచ్చారు స్థానికులు. తండ్రి గిరి కొనఊపిరితో ఉండగా 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పెద్ద కూతురు తనుశ్రీ మృతదేహం కోసం గాలిస్తున్నారు. ఈ ఆత్మహత్యకు ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పాకాల పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హంద్రీ - నీవా కాల్వలకు నీరు విడుదల




**నంద్యాల, (రాజధాని వార్తలు):** మల్యాల వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం నుంచి మూడు పంపుల ద్వారా నీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. ఈరోజు (గురువారం) మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద పూజలు నిర్వహించిన అనంతరం స్విచ్ఛాన్ చేసి హంద్రీ - నీవా కాల్వలకు నీటిని విడుదల చేశారు సీఎం. శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి సీమ జిల్లాలకు హంద్రీ - నీవా కాల్వ ద్వారా నీరు విడుదలయ్యాయి. ఆపై మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని ముఖ్యమంత్రి సందర్శించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి సీమ జిల్లాలకు వివిధ కాల్వలకు.. రిజర్వాయర్లకు విడుదల చేసిన నీటిని సక్రమంగా వినియోగించుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు. ఇరిగేషన్ శాఖ అంటే ప్రాజెక్టులు, కాల్వలే కాకుండా భూగర్భ జలాల వినియోగం వంటివి కూడా చూసుకోవాలన్నారు. తిరుపతి వద్ద గాలేరు - నగరి, హంద్రీ - నీవా, సోమశిల - స్వర్ణముఖి కలిసేలా ప్రణాళికలు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, ఫరూక్, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి మంత్రి లోకేష్ అండ

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. రాయలసీమలో బోయ నరసింహులు కుటుంబం ఫ్యాక్షన్ భూతానికి బలి అయ్యింది. ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురు కిరాతకంగా హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో బోయ నరసింహులు కుటుంబాన్ని మంత్రి లోకేష్.. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కాగా.. రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటుంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారి కాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి




కుటుంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. బాలుడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు బోయ నరసింహులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫుల్లు కిక్కు!.. భారీగా పెరిగిన మద్యం విక్రయాలు

**అనంతపురం, (రాజధాని వార్తలు):** పెగ్గు మీద పెగ్గేయ్... అంటూ మద్యంప్రియులు ఫుల్లుగా తాగేశారు. 2025-26 తొలి త్రైమాసికంలో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. గతేడాది త్రైమాసికం కంటే.. ఈసారి భారీగా పెరిగాయి. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఏకంగా 6.74 లక్షల కేసుల మద్యం అమ్ముడైంది. ఇందులో లిక్కర్ 4.24 లక్షలు, బీర్ 2.50 లక్షల కేసులు విక్రయించారు. రమారమి రూ.302 కోట్ల విలువైన మద్యం సేల్స్ జరిగాయి.

**తొలి త్రైమాసికంలో భారీగా...**

అనంతపురం, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, కంబదూరు, కణేకల్లు, రాయదుర్గం, శింగనమల, తాడిపత్రి, ఉరవకొండ ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ నెలల్లో పెద్దఎత్తున లిక్కర్, బీర్ కేసులు విక్రయించారు. అనంతపురం ఎక్సైజ్ సర్కిల్ 2.15 లక్షల కేసులు అమ్ముడయ్యాయి. గతేడాది 3.51 లక్షల కేసుల మద్యం మాత్రమే విక్రయించారు. 2024 ఏప్రిల్, మే, జూన్ త్రైమాసికంలో లిక్కర్ 2.55 లక్షల కేసులు, బీర్ 95,631 కేసులు అమ్ముడయ్యాయి. మొత్తంగా 3.51 లక్షల లిక్కర్, బీర్ కేసులు విక్రయించారు. తద్వారా రూ.226.47 కోట్ల విలువైన మద్యం వ్యాపారం సాగింది. గతేడాది కంటే ఈసారి తొలి త్రైమాసికంలో భారీగా అమ్మకాలు పెరిగాయి. గతేడాది కంటే లిక్కర్ 66.08 శాతం, బీర్ 161.66 శాతం విక్రయాలు పెరగడం గమనార్హం. మొత్తంగా ఈ ఏడాది 92.08 శాతం అధికంగా విక్రయాలు సాగాయి.




**బీర్లు పొంగించారు....**

ఈ ఏడాది బీర్లు ఉప్పొంగాయి. యువత, మధ్యవయసు వారు భారీగా బీర్ల కొనుగోలుకు ఉత్సాహం చూపారు. గతేడాది 95,631 కేసులు మాత్రమే అమ్ముడు పోగా.. ఈసారి ఏకంగా 2.55 లక్షల కేసులు దాటించారు. అత్యధికంగా కంబదూరు సర్కిల్లో బీర్ల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. గతేడాది కేవలం 915 కేసులు అమ్ముడు కాగా.. ఈసారి ఏకంగా 6,747 విక్రయాలతో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానంలో శింగనమల నిలిచింది. శింగనమల సర్కిల్లో 247.68 శాతం, కళ్యాణదుర్గం 226.54 శాతం అమ్మకాలు జరిగాయి. అనంతపురం కూడా బీర్ల అమ్మకాల్లో ఈ మూడు సర్కిళ్ల కంటే వెనుకబడటం గమనార్హం. గతేడాది కంటే ఈసారి బీర్ల అమ్మకాలు 161.66 శాతం పెరిగాయని చెప్పవచ్చు.

## కేటీఆర్ మిత్రుడు దుబాయ్‌లో చనిపోయాడు : సీఎం రేవంత్




**ఢిల్లీ :** సీఎం రేవంత్ రెడ్డి హస్తిన పర్యటన రెండోరోజు కొనసాగుతోంది. ఈరోజు ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు సీఎం. ఈ చిట్‌చాట్‌లో కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లాగా తాము ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేయలేదని, చేయబోమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏం జరిగిందో వారి కుటుంబసభ్యులే బయటికి వచ్చి చెప్తున్నారని.. తన సొంత ప్రయోజనాల కోసం కాకుండా తెలంగాణ ప్రయోజనాల కోసమే తాను ఢిల్లీకి వెళ్తున్నానని చెప్పుకొచ్చారు రేవంత్. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్ హౌస్‌కి వెళ్లాలా? అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు రేవంత్ రెడ్డి.

**పారిపోయిన వ్యక్తి కేటీఆర్...!**

దుబాయ్‌లో మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడు కేదార్ డ్రగ్స్ తీసుకుని చనిపోయాడని సీఎం రేవంత్ అన్నారు. దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టును తెలంగాణకు తెప్పించినట్లు తెలిపారు. కేటీఆర్ గంజాయి బ్యాచ్ అని.. అతని చుట్టూ ఉండేవాళ్లు డ్రగ్స్ తీసుకుంటారని ఆరోపించారు. డ్రగ్స్ తీసుకునే కేటీఆర్ తో తానేం మాట్లాడతానని ఎద్దేవా చేశారు. వైట్ ఛాలెంజ్ విసిరితే పారిపోయిన వ్యక్తి కేటీఆర్ అంటూ చురకలు అంటించారు. డ్రగ్స్‌పై మాట్లాడకుండా కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకుంది కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు.

**అర్ధరాత్రి లోకేష్‌తో రహస్య భేటీనా?**

ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కేటీఆర్ రహస్యంగా ఎందుకు కలిశారు?, అర్ధరాత్రి వేళ లోకేష్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు చేశారు?.. ఇలా లోకేష్‌తో మూడుసార్లు కేటీఆర్ ఎందుకు కలవాల్సి వచ్చింది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కాపాడేందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు సీఎం. మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని తేల్చి చెప్పారు.

## హెచ్‌సీఏ అక్రమాల కేసు.. నిందితులపై సీఐడీ ప్రశ్నల వర్షం

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** హెచ్‌సీఏ అక్రమాల కేసులో సీఐడీ కస్టడీ విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో అరెస్ట్ అయిన అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటె, శ్రీచక్ర క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్, ఆయన భార్య శ్రీ చక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవితను సీఐడీ కస్టడీకి తీసుకుంది. న్యాయవాది సమక్షంలో విచారణ కొనసాగుతోంది. ఫోర్జరీ కేసు, ఐపీఎల్ టికెట్ల వివాదం, హెచ్‌సీఏ నిధుల గోల్ మాల్‌పై జగన్‌మోహన్ రావును సీఐడీ ప్రశ్నిస్తోంది. ఆరు రోజులు పాటు నిందితులను విచారించేందుకు సీఐడీకి అనుమతించింది న్యాయస్థానం. ఈరోజు మొదటి రోజు నిందితులను సీఐడీ అధికారులు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులు గోల్ మాల్‌పై జగన్‌మోహన్ రావుతో పాటు నిందితులను సీఐడీ విచారిస్తోంది. శ్రీ చక్ర క్లబ్ ఏర్పాటు, ఫోర్జరీ చేసి ఎన్నిక అయిన విధానంపై సీఐడీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

**సర్కార్ కసరత్తు...**

హెచ్‌సీఏ ప్రెసిడెంట్ నుంచి జగన్‌మోహరావును సస్పెండ్ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే బీసీసీఐకు సర్కార్ లేఖ రాసింది. విజిలెన్స్ రిపోర్ట్‌ను కూడా బీసీపీఐకి అందజేసింది. హెచ్‌సీఏ ప్రస్తుత బాడీను రద్దు చేయాలని బీసీసీఐకు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.

**ఉప్పల్ సీఐ సస్పెండ్..**

మరోవైపు.. హెచ్‌సీఏ స్కామ్ కేసుకు సంబంధించి ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్కామ్‌లో తలదూర్చిన నేపథ్యంలో సస్పెండ్ అయినట్లు సమాచారం.

# వింజమూరు మండల నాయకత్వానికి దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని, తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన టార్గెట్‌ను ఇచ్చిన సమయం కంటే ముందే పూర్తిచేయాలని వింజమూరు మండల నాయకత్వానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దిశా నిర్దేశం చేశారు. వింజ మూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు మంగళవారం రాత్రి వింజమూరు మండల నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా లక్ష్యానికి చేరుకోవాలని, తెలియజేశారు. క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లతో, కలసి మండల నాయకత్వం ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. నాయకులు పార్టీ మరియు ప్రభుత్వ పరమైన, విషయాలను లేవనెత్తగా, వాటిని ఎమ్మెల్యే నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సీనియర్ నాయకులు, మంచాల శ్రీనివాసులు నాయుడు, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, ఎస్ కే ఖాజావలి, జూపల్లి రాజారావు, వనిపెంట సుబ్బారెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, చల్లా శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ సృజన, రాయుడు, కోడూరు నాగిరెడ్డి, దొరస్వామి నాయుడు, కే శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, వసంతరావు, గూడ నవీన్, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, భోజనపు ఆనంద్, తదితరులు ఉన్నారు.

# వింజమూరు ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గున్నం సుశీల



**వింజమూరు, (రాజధాని వార్తలు):** వింజమూరు మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్‌గా 11వ వార్డు సభ్యురాలు గున్నం సుశీల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత ఉప సర్పంచ్ జయలక్ష్మి ఇటీవల తన పదవికి రాజీనామా చేయడంతో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ అని వార్యమైంది. ఈ నేపథ్యంలో స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ వార్డు సభ్యుల సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను లాంచనంగా చేపట్టారు. ఈ క్రమంలో సభ్యులు అందరూ కలిసి ఏకాభిప్రాయం మేరకు ఉప సర్పంచ్‌గా గున్నం సుశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిడిఓ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సుజన, EOPRD గోపీ శ్రీనివాస్, ఇఓ కె.రామారావుల సమక్షంలో ఎన్నికల అధికారి తిరుమలయ్య ఉప సర్పంచ్ ఎన్నికను నియమ నిబంధనలు మేరకు ప్రశాంతంగా పూర్తి చేశారు. కాగా ఉప సర్పంచ్ ఎన్నిక సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వీర ప్రతాప్ తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

# కూటమి మోసాలను ఇంటింటికీ తీసుకెళ్దాం : నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

## - బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమంపై దిశా నిర్దేశం

**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఇంటింటికీ తీసుకువెళ్లి, ప్రజలను చైతన్య పరచాలని వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఆయన నివాసంలోని ఎన్ జే ఆర్ భవన్‌లో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్ మండల పరిధిలోని వైయస్సార్సీపి శ్రేణులకు “బాబు షూరిటీ మోసం గ్యారెంటీ” “రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంయుక్తంగా బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ పేరిట ప్రమాణ పత్రాలు పంపిణీ చేశారన్నారు. సాధ్యం కాని హామీలిచ్చిన చంద్రబాబు ఐదు కోట్ల మంది ప్రజలను సామూహికంగా మోసం చేశారని చెప్పారు. అధికారం చేపట్టి 13 నెలలవుతున్నా, తూతూ మంత్రంగా ఒక్క గ్యాస్ సిలిండర్, అరకొరగా తల్లికి వందనం మినహా చేసిందేమీ లేదని గుర్తు చేశారు. ఆగస్టు మొదటివారం లోపు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సి ఉందని తాను క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమంలో పాల్గొంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నక్క



భానుప్రియ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య రూరల్ మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి పలువురు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య రక్షణ కోసం సి హెచ్ సిని అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**వింజమూరు, (రాజధాని వార్తలు):** ప్రజారోగ్య రక్షణ కోసం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంగళవారం అర్ధరాత్రి వింజమూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 12 గంటల సమయంలో ఆస్పత్రి ప్రాంగణంలోనికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్, నైట్ డ్యూటీలో ఉన్న, డాక్టర్ శ్వేతతో కలిసి ఆసుపత్రిలోని, డయాలసిస్ వార్డు, జనరల్ వార్డులను, తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో డాక్టర్లు సిబ్బంది ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మెడిసిన్ అందుబాటులో ఉంచుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అర్ధరాత్రి ఆసుపత్రిని తనిఖీ చేయడం పట్ల అధికారుల్లో ఆందోళన మొదలైంది. ఎప్పుడు ఏ కార్యాలయానికి వస్తారో, ఏమి వివరాలు అడుగుతారో, ఎవరిపై ఏటుపడుతుందోనని, అధికారుల అప్రమత్తమయ్యారు. ప్రజల కోసం పరితపించే ఇటువంటి ఎమ్మెల్యేని గతంలో ఎన్నడూ చూడలేదని సీనియర్ సిటిజెన్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, కార్యాలయం సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# పేదరికం పోవాలంటే చదువు ఒకటే మార్గం

## - సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యస్థాని



**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంగా చదివితే, పేదరికం పోతుందని సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యస్థాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణం ఖాజా నగర్‌లోని ఉర్దూ పాఠశాలలో సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యస్థాని ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి బుధవారం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి-2 రత్నం పాల్గొని 100 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. దాతల సహకారంతో యస్థాని చేస్తున్న సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రత్నం మాట్లాడుతూ నిరుపేదలు ఉన్నత విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో యస్థాని దాతల సహకారంతో విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తున్నారన్నారు. బుచ్చి మండలంలోనే కాకుండా ఇతర మండలాల్లో కూడా నిరుపేదలు ఎక్కడున్నారో గుర్తించి వారికి విద్యా సామాగ్రి పంపిణీ చేసిన రోజులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. నిరుపేదలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. మండలంలో ఎక్కువ విద్యార్థులు ఉన్న ఏకైక పాఠశాల ఉర్దూ పాఠశాల అని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులు చక్కగా విద్యను బోధించారని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు బోధన అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఖాదర్ బాష, వైస్ చైర్మన్ జబీన్, సొసైటీ సభ్యులు రహమతుల్లా, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 11 రెడ్డి జగన్ రెడ్డి కూటమి పరిపాలనపై మాట్లాడే అర్హత నీకు లేదు : బొబ్బేపల్లి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జగన్ రెడ్డి కూటమి పరిపాలన పై మాట్లాడే అర్హత నీకు లేదు. సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జగన్ రెడ్డి నువ్వు ఎంతసేపు ప్రతిపక్షం ప్రతిపక్షం అని మాట్లాడుతున్నావు నీకు అసలు ప్రతిపక్ష హోదా ఎక్కడుంది ఈ రాష్ట్రంలో దానికి కూడా పనికిరావనే కదా రాష్ట్ర ప్రజలు 11 సీట్లు పరిమితం చేసింది. నీలాగా కూటమి ప్రభుత్వం పిచ్చి మందు పంచలా మీలాగా పిచ్చి మందు వ్యాపారం చేయడంలా అక్రమంగా గ్రావెల్ దోచుకోవడంలా ఇసుక మాఫియా చేయడంలా భూదందాలు చేయడంలా అక్రమ కేసులు పెట్టడంలా యువతని అంధకారంలోకి నెట్టలా రైతులు నోరు కొట్టలా మూడు రాజధానుల పేరుతో మోసం చేయలా ప్యాలెస్‌లో కూర్చొని పబ్జి గేమ్ ఆడటంలా ఎగ్ పప్స్ తిని కోట్ల రూపాయలు అప్పులు చేయడంలా అసెంబ్లీలో బూతులు మాట్లాడడంలే. రాష్ట్ర ప్రజలు ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని ఇచ్చిన హామీలన్నీ కూడా ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ అప్పుల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ సుపరిపాలన అందిస్తూ నువ్వు చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ రాష్ట్ర రాజధాని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తూ కొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా పోలవరం ప్రాజెక్టుని నిర్మాణం చేస్తూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ కాకుండా ప్రభుత్వమే నడిపిస్తూ అనేక కంపెనీలని రాష్ట్రంలోకి తీసుకు వచ్చేందుకు అడుగులు ముందుకు వేస్తూ ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి ఇవే రెండిటిని కూడా జోడి గుర్రాల లాగా నడిపిస్తున్నటువంటి త్రిమూర్తులు కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో 40 సంవత్సరాల అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు కొన్ని లక్షల మంది గుండెల్లో అభిమానాన్ని పెంచుకున్న ఒక విషయాన్ని నిర్దేశం ఇచ్చేటువంటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీళ్ళ సారథ్యంలో రాబోయే నాలుగు సంవత్సరాలలో కూడా భారత దేశంలోనే ఒక ఉన్నతమైన స్థానంలో ఆంధ్ర రాష్ట్రం ఉండబోతుంది అది ఓర్వలేక నువ్వు పిచ్చి మాటలు మాట్లాడుతున్నావు ఆ పిచ్చి కొద్దిగా తగ్గించుకుంటే నీకు మంచిది.

# బడి బయట పిల్లలు బడి బడిలో ఉండాలి

## - జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యుడు తాటికొండ మోహన్

**సంగం, (రాజధాని వార్తలు):** 6 నుంచి 14 సంవత్సరాలు వయసు కలిగిన విద్యార్థులు బడిలో అడ్మిషన్ పొంది బడికి ప్రతి రోజూ రావాలని జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యుడు తాటికొండ మోహన్ తెలియజేశారు.ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తున్నది కాబట్టి వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్సు డిక్షనరీ మొదలయినవి అందచేస్తున్నది. అలాగే మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన బియ్యంతో ఆహారాన్ని అందిస్తున్నది. రాగిజావా, చిక్కి, గుడ్డు మొదలైనవి అందిస్తున్నది. తల్లికి వందనం పేరుతో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నది కాబట్టి ఇటువంటి అవకాశాలు అన్నీ కూడా వినియోగించుకొని విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య యొక్క అవసరాన్ని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండమ్మ, కొండయ్యను దువ్వూరు హైస్కూలు నందు చేర్చడానికి తల్లిదండ్రులు అంగీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దువ్వూరు హైస్కూల్ ఉపాధ్యాయుడు సుధీర్ బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.



# రావుల మృతదేహానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘన నివాళులు

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన మనుబోలు టిడిపి సీనియర్ నాయకులు రావుల అంకయ్య గౌడ్ అకాలమృతి బాధాకరమని ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్యానించారు మనుబోలు కోదండరాంపురంలోని ఆయన నివాసంలో అంకయ్య గౌడ్ బుధవారం మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ రావుల మృతి పార్టీకి పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు పార్టీ అన్నా తానన్న ఎనలేని ప్రాణమని గుర్తు చేసుకున్నారు ఆయన కుమారుడు జితేంద్ర మండల కమిటీలో ఉన్నారని తెలిపారు ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గాలి రామకృష్ణారెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు, ముంగర విజయ్ భాస్కర్ రెడ్డి పచ్చిపాల రామిరెడ్డి శివుడు రాజా గౌడ్, వేడిచర్ల వెంకటరమణారెడ్డి రాయపాటి కిరణ్ కుమార్, కలికి రమేష్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బండి కట్టు రవి, అదేవిధంగా మండల వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా నాయకులు, బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొని ఆయనకి నివాళులు అర్పించారు.



# జగన్ నీకు ఇక నోఛాన్స్

## - గత వైఎస్‌ఆర్‌సి‌పి పాలన దుర్మార్గపు పాలన





**మనుబోలు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి అధికారం వచ్చే అవకాశం ఇక లేదని స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.మనుబోలు మండల పరిధిలోని మడమనూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు కోటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు తెలియజేస్తూ కరపత్రాలు పంచిపెడుతూ గ్రామంలో ఉన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ కోరడంతో ప్రజలు అధికారం ఇచ్చారని., జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో అరాచక పాలన సాగించారని దుయ్యబట్టారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో టిడిపి నాయకులు కొల్లు రవీంద్ర, అచ్చం నాయుడు, చింతమనేని, దూళిపాళ్ల నరేంద్ర, జెసి ప్రభాకర్ రెడ్డి జెసి అస్మిత రెడ్డి తదితరులపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు. చివరకు టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పోయింది కూడా కేసులు బనాయించి జైలుకు తరలించారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకులు పై వేధింపులు చేస్తున్నారని, వల్లభనేని వంశీ నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వంటి మంచి నాయకుల పై వేధింపులు చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ఒక అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలు బుద్ధ ముంచారని ఇకపై జగన్కు ప్రజలు అధికారం కట్టబెట్టే ప్రసక్తే లేదంటూ స్పష్టం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని హయాంలో మురుగు కాలువల నిర్మాణంలో కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని, ఎక్కడికి వెళ్లినా మురుగు కాలువల్లో నీరు పోవడం లేదని ఎక్కడికక్కడ ఆగిపోతుందని దీంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు గోడు వెళ్ళబోతున్నారని ఇలాంటి పాలన ఎప్పుడు ఎక్కడ చూడలేదన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా చెప్పడానికి కూడా సిగ్గు పడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు ఓటమి ప్రభుత్వం అధికారం రావడంతో వ్యవస్థలను అన్నిటిని ఒక దారికి తీసుకొని వచ్చి అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్నారు అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో దేగ పూడి బండేపల్లి కాలువ, సర్వేపల్లి రిజర్వాయర్, తిరుమలం పాడు హై లెవెల్ బ్రిడ్జి, పొదలకూరులో మెగా మినరల్ వాటర్ ప్లాంట్ వంటి పనులను నిలుపుదల చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు గాలి రామకృష్ణారెడ్డి పొన్నూరు రామకృష్ణయ్య నూనె లక్ష్మయ్య వెధోటి భాస్కర్ రెడ్డి లాయర్ కృష్ణయ్య సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి విద్యుత్తు కూటమి ప్రభుత్వ ధ్యేయం : డాక్టర్ కడియాల లలిత్ సాగర్

**దర్శి, (రాజధాని వార్తలు):** విద్యుత్ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం సోలార్ విద్యుత్ గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సహకారంతో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ను అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో భాగంగా ప్రతి ఇంటికి సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కోరారు. బుధవారం దర్శిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సోలార్ సౌరశక్తి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లో విద్యుత్తు ఖర్చును తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. విద్యుత్ సౌరశక్తి పలకల ఏర్పాటుకు ప్రభుత్వం 25% సబ్సిడీస్తుందని మిగిలిన మొత్తం రుణం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మీ ఇంటి అవసరాలకు వాడుకొని మిగిలిన విద్యుత్తును అమ్ముకొని కూడా లాభం పొందవచ్చు అన్నారు. 25 ఏళ్ల పాటు విద్యుత్తును వాడుకునే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం డా లలిత్ గారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, సోలార్ ప్లాంట్ ఎల్ విన్ఎనర్జీ కంపెనీ ఎండి విజయ భాస్కర్,



విద్యుత్ శాఖా డిఇ శ్రీనివాస్ దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్ & బూత్ ఇంచార్జిలు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నల్లపరెడ్డిని పరామర్శించి సంఘీభావం తెలిపిన కోవూరు ప్రజలు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఇటీవల మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై వేమిరెడ్డి దంపతుల ముఖ్య అనుచరులు తెలుగుదేశం పార్టీ నాయకులు దాడిలో నల్లపరెడ్డి ఇల్లు మొత్తం ధ్వంసం అవడంతో కోవూరు మండలం లోని పడుగుపాడు, వేగూరు, చెర్లోపాలెం గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు నల్లపరెడ్డి నివాసానికి చేరుకొని ఘటన స్థలాన్ని మొత్తం చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సంఘీభావాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు మరియు స్థానిక సంస్థల ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం స్ఫూర్తితో సుపరి పాలన తొలి అడుగు


## - మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ముత్తహర్

**సంగం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో, టిడిపి సీనియర్ నాయకులు కర్నాటి రవీందర్ రెడ్డి నాయకత్వంలో బుధవారం సంగం టౌన్‌నందు మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ముతహర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంగం గ్రామంలో 203, 204 బూతులలో "సుపరి పాలన లోతొలిఅడుగు" కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు తల్లికి వందనం, ఉచిత సిలిండర్లు, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వారు వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారంలో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫయాజ్, సయ్యద్ సర్దార్, క్లస్టర్ ఇంచార్జ్ దండే పెంచలయ్య పాల్గొన్నారు.

# ఘనంగా జాప్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర అధ్యక్షులు రవితేజ జన్మదిన వేడుకలు నెల్లూరులో ఘనంగా జరిగాయి. జాప్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి చరిత్ర కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ, జాప్ నాయకులు మధు తదితరులు రవితేజని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రవితేజకు శుభాకాంక్షలు చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ఎల్లవేళలా ముందుంటూ, రాష్ట్రస్థాయిలో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్న రవితేజను అభినందించారు.

# అదుపు తప్పి లారీ బోల్తా

**కొడవలూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలం పరిధిలోని రాచర్లపాడు జాతీయ రహదారిపై లారీ బోల్తా. వివరాలులోకి వెళితే గుంటూరు నుంచి చెన్నైకి మిర్చి లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ నిద్రమత్తు కారణంతో అదుపుతప్పి తెల్లవారుజామున లారీ కల్వర్టర్‌ను ఢీకొట్టి సర్వీస్ రోడ్డుపై బోల్తా పడింది. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో హైవే అంబులెన్స్ ద్వారా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకి తరలించారు. ఈ విషయమై కొడవలూరు పోలీస్ అధికారులు ఆరా తీస్తున్నారు.



# యూరియా ఇవ్వకపోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు పై బైఠాయించిన రైతులు




**అనంతసాగరం, (రాజధాని వార్తలు):** యూరియా రైతులకు ఇవ్వకపోవడంతో రైతులు బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ యూరియా కోసం రైతులు మూడు రోజుల నుండి ఆటోలు బాడుగకు తీసుకొని సొసైటీ దగ్గరకు వస్తున్నారని కానీ రైతులకు యూరియా ఈ రోజు, రేపు అంటూ తిప్పుతున్నారు. ఈ సొసైటీ వారు ఆఫీస్ తాళం తీసి మళ్ళీ రైతులను చూసి మళ్ళీ సొసైటీ ఆఫీసుకు తాళం వేసుకొని యూరియా ఇవ్వకుండా వెళ్లిపోయారని అన్నారు. పలుకుబడి ఉన్న రైతులకు యూరియా ఇస్తూ సామాన్య రైతులకు ఇవ్వడం లేదన్నారు. రోజుకు ఎన్ని లారీల యూరియా వస్తుందో, ఎంత మంది రైతులకు ఇస్తున్నారో స్టాక్ బోర్డు బయటపెట్టాలన్నారు. రైతులకు యూరియా ఇచ్చే వరకు రోడ్డు మీద నుంచి వెళ్లమని రైతులు భీష్మించి కూర్చున్నారు. మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రైతులందరికీ యూరియా ఈ రోజు ఇస్తామని సిపిఎం నాయకులకు చెప్పడంతో రైతులు రాస్తా రోకో విరమించారు. సొసైటీ వారు వచ్చి ఆఫీస్ తాళాలు తీసి రైతులకు యూరియా ఇవ్వడం జరిగింది. అనేక గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు అభివృద్ధి ప్రదాత మంత్రి ఆనం

## - టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులు రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు కర్నాటి రవీందర్ రెడ్డి

**సంగం, (రాజధాని వార్తలు):** ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు మండల టిడిపి అధ్యక్షులు బాణా శ్రీనివాసులు రెడ్డి, సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు కర్నాటిరవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆత్మకూరు నియోజవర్గం శాసనసభ్యులు మరియు రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకారం చుట్టారు. సంగం టౌను మరియు సంఘం గ్రామంలోని కొన్ని కాలనీలు. మరియు ఎస్టీ కాలనీ. ఎస్సీ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంగం మండల కార్యదర్శి గంగిశెట్టి సత్యం,మండల ప్రధాన కార్యదర్శి మాగం గిరి, బూతు కస్టర్ ఇంచార్జ్ దండే పెంచలయ్య,



మండల యువ నాయకులు మండల తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి చరణ్ రెడ్డి. తెలుగు యువత ప్రెసిడెంట్ కర్నాటి ప్రమోద్ చరణ్ కుమార్ రెడ్డి. యువ నాయకులు వినయ్ రెడ్డి. జండా దిబ్బ యువ నాయకులు మండలతెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య. మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు, పఠాన్ ఫయాజ్. గ్రామ బూతు కస్టర్ ఇంచార్జ్ గువ్వాడి చంద్రశేఖర్. గ్రామ స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ మరియు మండల మైనార్టీ సెల్ కార్యనిర్వహణ అధికారి సయ్యద్ సన వల్ల. వార్డు నెంబర్ మరియు గ్రామ మైనార్టీ అధ్యక్షుడు- ఎస్.కె షఫీ. మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి - తాలూరు కిషోర్. టిడిపి కార్యకర్త ఎస్ కే మా భాష తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష

## - టిడిపి యువత నాయకులు కర్నాటి చరణ్ రెడ్డి, వినయ్ రెడ్డి



**సంగం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్షాని తెలుగుదేశం పార్టీ యువత నాయకులు కర్నాటి చరణ్ రెడ్డి, వినయ్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో, టిడిపి సీనియర్ నాయకులు కర్నాటి రవీందర్ రెడ్డి నాయకత్వంలో సంగం గ్రామంలో "సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం" చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేసే అన్నారు. సంఘం ప్రజలు చంద్రబాబును దీవించాలని వరు కోరారు. తెలుగు దేశం పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సర్ సంకటంలో భారత ప్రజాస్వామ్యం

భారత ప్రజాస్వామ్యానికి ఉపశమనం, సందేహం లేదు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై విచారణలో సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల గురించి నేను ప్రస్తావిస్తున్నాను. సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయాలను స్వాగతించవలసిందే. అయితే అసలు సమస్యపై నుంచి మన దృష్టిని మళ్లించే ఒక తీవ్రప్రమాదమూ వాటిలో అంతర్గతంగా ఉంది. వయోజనులను ఓటర్‌గా నమోదు చేసేందుకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకోవాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. అలాగే సర్ ప్రక్రియ కేవలం నెల రోజులలో పూర్తి చేయడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించింది. బిహార్‌లోని కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా సమగ్ర సవరణకు ఎదురయ్యే అవరోధాలను ప్రస్తావించింది. నిజమే, అవన్నీ నిజమైన సమస్యలు, జరూరుగా పరిష్కరించవలసినవి. కానీ, ప్రస్తావిత అంశాలపైనే మన దృష్టి కేంద్రీకృతమైతే ప్రాథమిక ప్రాధాన్యమున్న అంశం ఉపేక్షితమయ్యే అవకాశమున్నది. అది బిహార్‌కు మాత్రమే కాదు, సమస్త భారతదేశాన్ని ప్రభావితం చేసే అంశమది. మరింత కచ్చితంగా చెప్పాలంటే భారత ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య భవిష్యత్తును ప్రతి కూలంగా ప్రభావితం చేసే సమస్య అది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణతో భారత ప్రజాస్వామ్యానికి దాపురించిన ప్రమాదమేమిటో మనం స్పష్టంగా గుర్తించాలి. అది కేవలం బిహార్‌కు మాత్రమే పరిమితమైనది కాదు. బిహార్ ఆరంభం మాత్రమే. ఆ రాష్ట్రంలో ఆ ప్రక్రియను పూర్తి చేసిన తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలోను, అనంతరం దేశవ్యాప్తంగా ఆ ప్రక్రియను అమలు పరిచేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగానే 'సర్' అమలుకు సన్నద్ధమవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘాలను ఈసీఐ ఆదేశించింది. 'సర్' చట్టబద్ధతపై దేశ సర్వోన్నత న్యాయస్థానం విచారణ కొనసాగుతున్న సమయంలోనే ఈసీ ఆ ఆదేశం జారీ చేయడం గమనార్హం. 'సర్' కేవలం ఓటర్ల జాబితా సవరణ కాదు. అది ఓటర్ల జాబితాను సమూలంగా సరికొత్తగా రూపొందించడమే. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఓటర్ల జాబితాను ఎలా సృష్టించాలనే విషయమై నియమాలు, విధానాలు, మార్గదర్శక సూత్రాలను తిరగరాయడమే. ఈ ప్రక్రియ వల్ల సార్వత్రిక వయోజన ఓటుహక్కు పునాది సూత్రమే ప్రమాదంలో పడుతుంది. బిహార్ విషయంలో ఉపశమనం లభించినప్పటికీ ఆ ప్రక్రియను పూర్తిగా రద్దు చేసి తీరాలని మనం డిమాండ్ చేయవలసిన అవసరమున్నది. సార్వత్రిక వయోజన ఓటు హక్కు మన స్వాతంత్ర్యోద్యమ ప్రధాన లక్ష్యాలలో ఒకటి. 1928లో మోతీలాల్ నెహ్రూ కమిటీ తొట్టతొలుత ఈ సమున్నత లక్ష్యాన్ని ప్రతిపాదించింది. 1929లో లాహోర్ కాంగ్రెస్‌లో ఆమోదించిన పూర్ణ స్వరాజ్ తీర్మానంలో ఆ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. భారత రాజ్యాంగం 'వయోజన ఓటు హక్కు' సూత్రాన్ని అధికరణ 326 ద్వారా చేర్చుకున్నది : లోక్‌సభ, శాసన సభలకు వయోజన ఓటుహక్కు విధానంపై ఆధారపడి ఎన్నికలు జరుగుతాయి అనగా భారతీయులై ఉండి, నిర్దేశిత తేదీకి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటుహక్కు ఉంటుంది'. భారతీయ పౌరసత్వానికి ప్రాతిపదిక భారతదేశంలో పుట్టుక, నివాసంపై ఆధారపడి ఉంటుందని అధికరణ 5 పేర్కొంది. ప్రతి పౌరుడి పౌరసత్వానికి అధికరణ 10 భద్రత కల్పించింది: 'భారత పౌరుడు అయిన ప్రతి వ్యక్తి భారత పౌరుడుగా భావించబడే వ్యక్తి తన పౌరసత్వ హక్కును, పార్లమెంటు ఆమోదించే పౌరసత్వ హక్కు సంబంధిత చట్టాలకు లోబడి ఎన్నటికీ కోల్పోడు'. భారత పౌరసత్వానికి సంబంధించి ఈ రాజ్యాంగ బద్ధ హామీని వాస్తవం చేసేందుకు భారత గణతంత్ర రాజ్యం గత 75 ఏళ్లుగా పరిపూర్ణంగా నెరవేర్చింది. వయోజన ఓటుహక్కు ప్రతి ఒక్కరికీ లభించేందుకు, తద్వారా పౌర సత్వ హోదా ప్రతి ఒక్కరికీ కల్పించేందుకు భారత రాజ్య వ్యవస్థ కట్టుబడి ఉన్నదని అనుపమారాయ్ తన పుస్తకం 'మ్యాపింగ్ ఆఫ్ సిటిజెన్‌షిప్ ఇన్ ఇండియా'లో వివరించారు. 'అవశేష' పౌరులకు (వలస, పేదరికం లేదా సామాజిక విధానాలు ఇత్యాది కారణాల వల్ల సమాజంలో సంపూర్ణ భాగస్వామ్యం నుండి మినహాయింపబడిన వ్యక్తులు) సైతం ఓటింగ్ హక్కులు నిరాకరించడం జరగలేదు. కనుకనే స్వతంత్ర భారతదేశంలో ఓటు వేయడమనేది ఒక లౌకిక ఆచారంగా రూపొంది పవిత్ర హోదాను సంతరించుకున్నదని రాజకీయ మానవశాస్త్రవేత్త ముకులిక బెనర్జీ వాదించారు. ఆమె వాదన విస్తృత ఆమోదం పొందింది. ఆ శుభ పరిణామం యాదృచ్ఛికంగా సంభవించలేదు. ఏ ఒక్క వయోజనుడు మినహాయింపబడకుండా ఓటర్ల జాబితాలో స్థానం పొందేందుకు అవసరమైన చట్టాలు చేసి, వాటిని అమలుపరుస్తున్నారు. అమెరికా, ఇతర ప్రజాస్వామ్య దేశాలలో ఓటరుగా నమోదేయేందుకు స్వయంగా ప్రతివ్యక్తి దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. అయితే భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ఓటుహక్కుకు అర్హుడైన ప్రతి పౌరుడినీ ఓటరుగా నమోదు చేసే బాధ్యతను రాజ్య వ్యవస్థపై మోపింది. ఈ కారణంగా అమెరికాలో మొత్తం వయోజనులలో 74 శాతం మంది మాత్రమే ఓటర్ల జాబితాలో ఉండగా మన దేశంలో 96 శాతం మంది వయోజనులు ఓటర్ల జాబితాలో ఉంటున్నారు. ఓటర్ల జాబితాలో నమోదుకు వ్యక్తులు విడివిడిగా దరఖాస్తు చేసుకోవచ్చు, అయితే భారత పౌరుడు అయిన ప్రతి వయోజనుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అంతిమంగా ఎన్నికల అధికారులపై ఉంచారు. ఓటుహక్కుకు అర్హుడైన ఏ వయోజనుడినీ ఓటర్ల జాబితా చేర్చకుండా వదిలివేయకూడదు. నిర్దిష్ట ప్రాంతంలో నివాసముంటున్న ప్రతి వ్యక్తినీ పౌరుడుగా భావించి, అతని పేరు విధిగా ఓటర్ల జాబితాలో చేర్చాలి.

# మతోన్మాద పాలనతో దేశానికి ముప్పు

**- ప్రపంచంలో మొట్టమొదటి అబద్ధాల కోరు మోడీ - స్మార్ట్ మీటర్లను రద్దు చేసే వరకు తీవ్రస్థాయి ఉద్యమం - అట్టహాసంగా కాకినాడ జిల్లా సిపిఐ మహాసభలు - ప్రజా ప్రదర్శనతో ఎరుపెక్కిన సామర్లకోట**








**సామర్లకోట, (రాజధాని వార్తలు):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న మతోన్మాద విధానాల వల్ల ఈదేశానికి ముప్పు ఉందని, భారత రాజ్యాంగం ప్రమాదంలోకి వెళుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ విమర్శించారు. బుధవారం సిపిఐ కాకినాడ జిల్లా ద్వితీయ మహాసభలు సామర్లకోటలో ఆర్భాటంగా జరిగాయి. స్థానిక నీలమ్మ చెరువు వద్ద తొలుత బహిరంగ సభ జరిగింది. ఈ బహిరంగ సభకు జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ అధ్యక్షత వహించారు. తొలుత దేగ ప్రభాకర్ మాట్లాడుతూ ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే మొట్టమొదటి అబద్ధాలు కోరు అని, అదేవిధంగా రాష్ట్రంలో చంద్రబాబు మరో అబద్ధాలు కోరని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తానని చెప్పి నాలుగు గోడల మధ్య అతనే ప్రశ్నించుకుంటున్నాడని, నరేంద్ర మోడీ గడచిన 11 సంవత్సరాల ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో 68 సార్లు విదేశాలకు వెళ్లానని చెప్పుకుంటున్నాడని, భారత దేశంలో మణిపూర్ మాత్రం వెళ్లేందుకు అతనికి సమయం కుదరలేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. అదేవిధంగా దేశంలో ప్రతి 45 నిమిషాలకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడని మీ ప్రభుత్వంలో లెక్కలే చెబుతున్నాయని, కార్పొరేట్ కంపెనీలకు 15 లక్షల కోట్లు దోచి పెట్టారని దాంట్లో ఒకటో వంతు రైతులకు అందించి ఉంటే ఆత్మహత్యలు ఆగిపోతాయని దేగ ప్రభాకర్ అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీని చంద్రబాబు పొగడ్తలతోనే సరిపెడుతున్నారని ఇప్పటివరకు 21 సార్లు ఢిల్లీకి వెళ్లి కనీసం ఒక్క రూపాయి కూడా తీసుకు రాలేదని, అప్పులుగా మాత్రం రూ. 31 వేల కోట్లు తీసుకొచ్చారన్నారు. మరో రూ. 34 వేల కోట్లు అప్పు తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజధాని పేరుతో నరేంద్ర మోడీ ముంత మట్టి, చెంబుడు నీళ్లు ఇచ్చారు తప్ప మరల రెండోసారి శంకుస్థాపన చేసి రాష్ట్రానికి ఏమిచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి దుర్గా భవాని మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం ఆపాలని, బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని, ఆ విధానం రద్దు చేసే వరకు తీవ్రస్థాయిలో ప్రజా సంఘాలు వామపక్ష పార్టీలను కలుపుకుని ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ట్రూ అఫ్ చార్జీలు, ఇంధన సర్దు బాటు చార్జీలు రద్దు చేయాలన్నారు. ఆదాని కంపెనీతో జరిగిన సక్కీ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గత జగన్ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు భూమి ఇళ్ళ స్థలాలకు ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం, ఆగస్టు 15 నాటికి ఆర్టీసి ఉచిత బస్సు నెరవేర్చకపోతే మహిళలు తిరగబడతారని ఆమె అన్నారు. సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ విశిష్టమైన ప్రాధాన్యత ఉందని, గతంలో ఇదే సామర్లకోటలో మున్సిపాలిటీలో ఎమ్మెల్యేలు చేసిన చరిత్ర ఈ సామర్లకోట ఉందని అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘనత కూడా ఈ సామర్లకోటకు ఉందని మధు అన్నారు. సామర్లకోట రైల్వే స్టేషన్ కాకినాడ రోడ్డు వైపు కూడా ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేషన్లో మరో బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మధు డిమాండ్ చేశారు. ఇంకా ఈ బహిరంగ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు కిర్ల కృష్ణారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, పిఎస్ నారాయణ, టి అన్నవరం పప్పు ఆదినారాయణ తదితరులు ప్రసంగించారు.

**ఎరుపెక్కిన సామర్లకోట:** బహిరంగ సభ అనంతరం వందలాది మంది పార్టీ శ్రేణులతో ప్రజా ప్రదర్శన నిర్వహించారు. డప్పు మోతలతో, ప్రజానాట్యం మండలి కళాకారుల విప్లవ గేయాలతో నీలమ్మ చెరువు వద్ద నుండి ప్రారంభమైన ఈ ప్రజా ప్రదర్శన విఘ్నేశ్వర థియేటర్, మఠం సెంటర్ మీదుగా స్టేషన్ సెంటర్‌కు చేరుకుని అక్కడనుండి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న రైతు భవన్ వద్దకు చేరుకుంది. దారి పొడవునా దిక్కులు పెక్కుటిల్లేలా నినాదాలిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ విజయవంతంగా సాగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు మడగలరమణ, పెదరెట్ల అర్జున్ రావు, సర్ప సూరిబాబు, అడపా చిట్టిబాబు, కాకినాడ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా విచ్చేసి పాల్గొన్నారు.

# విద్య పట్ల మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ

**- ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా విద్యార్థులకు విద్యా బోధన - గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, మెరుగైన సౌకర్యాలు - విద్యార్థుల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి - అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి స్వామి పర్యటన - అల్లవరం మండలం గోడి గ్రామంలోని అంబేద్కర్ గురుకులాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి**







**అల్లవరం, (రాజధాని వార్తలు):** విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి అంబేద్కర్ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను ఆయన బుధవారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని విద్యార్థులు కష్టపడి చదవాలని మంత్రి విద్యార్థులను కోరారు. కార్పొరేట్ విద్యకు దీటుగా మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. గురుకుల, సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజన పథకానికి నాణ్యమైన బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాణ్య మైన పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతోపాటు పాఠశాలలలో మెరుగైన సౌకర్యాలు, వంట వారికి శిక్షణ వంటి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని మంత్రి అన్నారు. గోడి గురుకుల పాఠశాలలో రూ. 20 లక్షలతో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం, బాస్కెట్ బాల్ కోర్టు, రూ.15 లక్షలతో ప్లే గ్రౌండ్ నిర్మాణానికి, బాలుర గురుకులంలో రూ.24 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, రూ.15 లక్షలతో ప్లే గ్రౌండ్ నిర్మాణానికి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావుతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం విద్యార్థినిలు, విద్యార్థులతో విడివిడిగా ముఖాముఖి నిర్వహించి పాఠశాలలో అందుకున్న సౌకర్యాలు, సమస్యలు, టీచర్ల బోధనా తీరు విద్యార్థులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నామన్నారు. విద్యార్థుల పట్ల మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. గురుకులాలు ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 10కి పెంచాం, ఐఐటీ నీట్‌లో త్రుటిలో అర్హత కోల్పోయిన విద్యార్థులకు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మోటిక్ కిట్స్ అందచేయడం జరుగుతుందన్నారు. ఏదైనా అనారోగ్యంతో చనిపోయిన విద్యార్థుల కుటుంబా లకు అండగా ఉండేందుకు సాంత్వన పథకం ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.

విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. అంబేద్కర్ బాలుర పాఠశాలలో తమకు తరగతి గదులు సరిపోవడం లేదని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. పాఠశాలలో అవసర మైన అదనపు తరగతి గదులు వెంటనే మంజూరు చేస్తానని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి హామీ ఇచ్చారు. అనంతరం నల్లమిల్లి గ్రామంలో ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలసి మంత్రి స్వామి రూ.15 లక్షలతో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో పరిపాలన భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# పేదల అభ్యున్నతి కోసం పని చేస్తున్న ప్రభుత్వం ఇది

**అల్లవరం, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం కృషి చేసే ప్రభుత్వమని ఏడాది పాలనలలో ప్రతి కుటుంబం ఆనందంగా ఉందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల ఆంజనేయ స్వామి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలో బుధవారం జరిగిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలిసి మంత్రి స్వామి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని అందజేసి సంక్షేమ పథకాల అమలులో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని చూడాలనే లక్ష్యంతో పి 4 పథకాన్ని ముఖ్యమంత్రి ముందుకు తీసుకు వచ్చారన్నారు. విద్యాభివృద్ధితో పాటు ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా సాధికారత సాధించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో ప్రతి కుటుంబం ఇంత ఆనందంగా, సంతోషంగా ఉండటం ఎన్నడూ చూడలేదన్నారు. కొద్ది నెలల్లో నిరుద్యోగ భృతి, ఉచిత బస్ ఇస్తున్నట్లు మంత్రి స్వామి అన్నారు. రాష్ట్రంలో



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ అభివృద్ధి, సంక్షేమం చేస్తున్నామని మంత్రి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా అన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రం నుండి తరలిపోయిన పరిశ్రమలను మళ్లీ తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి అన్నారు. ఇంకా ఎవరికైనా ఒకటి రెండు పథకాలు రాకపోతే ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తే పరిశీలించి అందరికీ ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు.

**అధికారం పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారు**

అధికారం పోవడంతో వైఎస్ఆర్ సీపీ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని మంత్రి శ్రీ బాల ఆంజనేయ స్వామి మండిపడ్డారు. గుడ్డలూడదీస్తాం అంటున్నారు ఇది ఎక్కడ సంస్కృతి ఆరోజు డోర్ డెలివరీ చేస్తే ఎవరి గుడ్డలూడదీశారని మంత్రి ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వెళుతుంటే స్వేచ్ఛగా అనుమతిస్తున్నాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామని మంత్రి అన్నారు. విపరీత వింత పోకడలకు పోయినందుకే ప్రజలు 150 సీట్లు నుండి 11 సీట్లకు పరిమితం చేశారని మండిపడ్డారు. ఆ 11 లో నేడు ఒక్కటి కూడా కనపడే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.

మాది అభివృద్ధి, సంక్షేమాన్ని ఇచ్చే ప్రభుత్వమే గాని రెచ్చగొట్టడం, అంతర్గత కుమ్ములా టలు కలహాలను సృష్టించే ప్రభుత్వం కాదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యని ర్వహణ కార్యదర్శి మెట్ల రమణబాబు, పెచ్చెట్టి చంద్ర మౌళి, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు సత్తిపండు రాజు, దాట్ల గోపిరాజు,కడలి వెంకటేశ్వరరావు, తోట శ్రీదేవి నరసింహారావు, పశ్చిమాల ఏడుకొం డలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా అయినా, యాడ్ అయినా సమంత రూటే వేరు



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంతను తెలుగు ఆడియన్స్ చాలా మిస్ అవుతున్నారు. సమంత నుంచి ఖుషి తర్వాత మరో తెలుగు సినిమా వచ్చింది లేదు. మయోసైటిస్ కారణంగా సినిమాల నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న సమంత రీఎంట్రీ తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు. రీసెంట్‌గా శుభం సినిమాతో నిర్మాతగా మారి అందులో చిన్న క్యామియో చేశారు కానీ హీరోయిన్‌గా ఫుల్ లెంగ్త్ రోల్ అయితే చేయలేదు. అయితే సమంత ఇప్పుడు ఓ వీడియో ద్వారా ఆడియన్స్ ముందుకు వచ్చింది. అలా అని అది సినిమాకు సంబంధించిన వీడియో కాదు. ప్రైమ్ వీడియో కోసం సమంత సరదాగా ఓ ప్రోమోలో నటించగా ఆ ప్రోమో అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ వీడియో సినిమాకు సంబంధించింది కాకపోయినా, అందులో ఉన్న డ్రామా, కామెడీ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నాయి. ఆ వీడియోలో సమంత క్యాజువల్‌గా తన కారావ్యాన్‌లో రిలాక్స్ అవుతూ ఏం చూడాలా అని ఆలోచిస్తూ ఉంటుంది. ఏ జానర్ సినిమా చూడాలా అని ఆలోచిస్తూ, సడెన్‌గా థ్రిల్లర్ సినిమాలు డిఫరెంట్‌గా ఎలా ప్రభావితమౌతాయి? అలా ప్రైమ్ కు సంబంధించిన కేటలాగ్ మొత్తం హైలైట్ అయ్యేలా యాడ్‌ను రూపొందించారు. వీడియోలో సమంత నటించిన ది ఫ్యామిలీ మ్యాన్ గురించి ప్రస్తావించారు. అయితే వీడియో మొత్తం మీద హైలైట్ అయింది సమంత చలాకీదనం, అల్లరి, తన స్క్రీన్ ప్రెజెన్స్. వీడియోలో సమంత పాతకాలపు వేషధారణతో ఓ సీన్ నుంచి మరో సీన్‌కు మారుతూ ఉంటుంది. ఈ వీడియో చాలా భారీగా ప్లాన్ చేసిందేమీ కాదు, ఇంకా చెప్పాలంటే భారీ షూటింగ్, భారీ రేంజ్‌లో వాయిస్ ఓవర్, మెసేజ్ కూడా లేకుండా ప్రైమ్ అందించే వాటి గురించి చాలా సింపుల్‌గా చూపించే ప్రయత్నం చేశారు. ఈ యాడ్‌లో సమంతను చూశాక ఆమె చాలా క్యాజువల్‌గా ఈ యాడ్ చేసినప్పటికీ తానేంటో నిరూపించుకున్నారని, సమంత తనదైన ముద్ర వేయడానికి ఆమెకు ఫుల్ లెంగ్త్ సినిమా పన్లేదని, కొన్ని నిమిషాల యాడ్ అయినా సరిపోతుందని ఆమె ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ఇక సమంత సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం ఆమె రక్త్ బ్రహ్మాండ్‌లో నటిస్తున్నారు.

# వీరమల్లుతో వెలిగిన బుర్జ్ ఖలీఫా




వన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తెలుగుతో పాటు, తమిళ్, హిందీ ఇతర భాషల్లోనూ పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పెద్దగా జరగడం లేదు అంటూ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేయడమే గొప్ప విషయం అయింది. అలాంటిది ఆయన ప్రమోషన్స్‌కు హాజరు అవుతాడా అంటే ఖచ్చితంగా డౌటే అంటున్నారు. కనీసం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అయినా ఆయన వస్తాడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీరమల్లు సినిమాకు సోషల్ మీడియాలో అభిమానులు ప్రచారం చేస్తున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు, నిర్మాత ఎఎం రత్నం సైతం సినిమా ప్రమోషన్స్‌కు ప్రయత్నాలు చేస్తున్నాడు. హీరోయిన్‌గా నటించిన నిధి అగర్వాల్‌ను ముందు పెట్టి ప్రచారం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తానికి వీరమల్లు సినిమాను జనాల్లోకి తీసుకు వెళ్లడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు అయితే జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం అయిన బుర్జ్ ఖలీఫాపై స్క్రీనింగ్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. బుర్జ్ ఖలీఫాపై అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్, సెలబ్రిటీల ఫోటోలు, ఇతరు ముఖ్య ఘట్టాలను స్క్రీనింగ్ చేయడం మనం చూస్తూ ఉంటాం. హరి హర వీరమల్లు సినిమాకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో అక్కడ ప్రదర్శించడం అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా పబ్లిసిటీకి ఇది దోహద పడుతుంది. ఇప్పటికే సినిమా ట్రైలర్‌కి వచ్చిన పాజిటివ్ బజ్ నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెరిగాయి. అంతకుముందు వరకు ఈ సినిమా ఎలా ఉంటుందో అని పవన్ కళ్యాణ్ అభిమానులు సైతం అనుమానం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వారే ట్రైలర్ అనుకున్నంత బ్యాడ్‌గా ఏమీ లేదు. కనుక సినిమా కూడా బాగానే ఉంటుందేమో అని అంటున్నారు. ఈ సినిమా పబ్లిసిటీ ఇంకాస్త జోరు పెంచితే, ఇతర సెలబ్రిటీలను అయినా ముందుకు తీసుకు వస్తే తప్పకుండా సినిమా భారీ వసూళ్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. క్రిష్ దర్శకత్వంలో మొదలైన ఈ సినిమా చాలా ఆలస్యం కావడంతో ఆయన తప్పుకున్నాడు. పవన్ డేట్లు కుదరక పోవడంతో క్రిష్ తప్పుకున్నాడు. క్రిష్ మొదలు పెట్టిన వీరమల్లు సినిమాను నిర్మాత ఎఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ పూర్తి చేశాడు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్‌కు జోడీగా నిధి అగర్వాల్ నటించిన విషయం తెల్సిందే. బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత కీరవాణి ఈ సినిమాకు సంగీతాన్ని అందించాడు. ఇప్పటి వరకు వచ్చిన పాటలు జనాల్లో పెద్దగా ఆధరణ దక్కించుకోలేదు. కానీ అవే పాటలు సినిమా విడుదల తర్వాత పాపులర్ అవుతాయనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చిరంజీవిని తీసుకు వచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని టాక్ వినిపిస్తుంది.

# అనుపమ 'పరదా'.. వచ్చేది ఎప్పుడంటే?




అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా వస్తున్న చిత్రం 'పరదా' ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇప్పటికే టీజర్, ఫస్ట్ సింగిల్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా, వినూత్న కథాంశంతో వస్తోందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. 'సినిమా బండి' దర్శకుడు ప్రవీణ్ కందరగుల ఈ సినిమాతో మరోసారి భావోద్వేగాలు, సామాజిక అంశాలను హైలెట్ చేస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో అనుపమతో పాటు దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. టీజర్‌లో కనిపించిన వారి నటనకు మంచి స్పందన లభించింది. అనుపమ ఒక పల్లెటూరి అమ్మాయిగా.. సంప్రదాయాల నేపథ్యంలో సాహసయాత్ర సాగించాల్సి వచ్చే కథాంశంతో ఈ సినిమా సాగనుంది. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ చిత్రం వినూత్న కథను అందించబోతోంది. తాజాగా విడుదలైన పోస్టర్‌లో అనుపమ లుక్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. సంప్రదాయ దుస్తుల్లో ఆమె లుక్‌తో పాటు, వెనుక భాగంలో దేవత విగ్రహం కనిపించేలా పోస్టర్ డిజైన్ చేశారు. ఈ పోస్టర్‌లోనే విడుదల తేదీ కూడా ప్రకటించారు. రాబోయే ఆగస్టు 22న 'పరదా' సినిమాను విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. అలాగే విడుదల చేసిన "యాత్ర నార్యాస్తు" అనే పాటకు కూడా మంచి స్పందన వస్తోంది. ఈ పాటను సంగీత దర్శకుడు గోపీసుందర్ కంపోజ్ చేశారు. వినూత్న సంగీతం, అర్థంతో కూడిన సాహిత్యం, అన్నీ కలిసి ఈ చిత్రంలోని పాటలను మరో లెవెల్‌కు తీసుకెళ్లాయి. ఫోక్ నృత్యాలు, సాంప్రదాయ కళలతో ఈ పాటను తెరకెక్కించిన విధానం కూడా వినూత్నంగా ఉంది. ఈ పాటలో వినిపించే ఉత్సాహభరితమైన టోన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతుంది. 'పరదా' సినిమా కథ, నేపథ్యం, కథానాయిక పాత్రల ప్రాధాన్యత.. ఇవన్నీ కలిసి ఈ సినిమాను ప్రత్యేకంగా నిలిపే అంశాలు. ముఖ్యంగా శ్రావణ మాసం సందర్భంగా కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు వస్తారు కాబట్టి ఆగస్టు 22న రిలీజ్ డేట్ చాలా సరైన ఛాయిస్‌గా మారింది. అనుపమ నటనకు ఇప్పటికే మార్కెట్‌లో క్రేజ్ ఉంది. ఆమె ఈ సినిమాలోని పాత్రతో మరోసారి తన నటనను నిరూపించుకునే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువా కలిసి నిర్మిస్తున్నారు

# అమెరికాలో కూడా 'శంభాల' హవా.. టీజర్‌తోనే స్ట్రాంగ్ బజ్!




యంగ్ హీరో ఆది సాయికుమార్ తనదైన నటనతో వేరియేషన్ పాత్రల్లో కనిపిస్తూ అభిమానులకు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల అతను ఎంచుకుంటున్న కథలు, కథానాయికలు కొత్తగా ఉండడమే కాకుండా, మార్కెట్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు నటిస్తున్న శంభాల: ఎ మిస్టికల్ వరల్డ్ సినిమా టీజర్‌కు విదేశీ తెలుగు సభలో అద్భుత స్పందన లభించింది. ఈ సినిమాకు సంబంధించి పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి వైరల్ ట్రాక్ రికార్డు అందుకున్నాయి. ఈ చిత్రాన్ని యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. సినిమా పక్కా సూపర్ నేచురల్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగనుందని టీజర్ ద్వారా ఒక క్లారిటి అయితే ఇచ్చేశారు. ఆది పాత్రలో అంతరంగిక పోరాటం, విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అన్నీ ప్రేక్షకుల మనసును ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో కూడా సినిమాపై అంచనాలను పెంచింది. తాజాగా అమెరికాలో జరిగిన ప్రముఖ తెలుగు సంఘం నార్త్ అమెరికా తెలుగు సొసైటీ 2025 ఈవెంట్‌లో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం హైలైట్‌గా మారింది. టాలీవుడ్ ప్రముఖులు అల్లు అర్జున్, సమంత, శ్రీలీల, సుకుమార్ ఈ వేడుకలో పాల్గొనగా, సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ స్టేజ్ పర్ఫామెన్స్ ఇచ్చారు. అదే సమయంలో థమన్ తాను ఆలపించిన నేపథ్య సంగీతంతో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం ప్రేక్షకులను ఆహ్లాదానికి గురి చేసింది. ఆదిని చూసి అందరూ చప్పట్లతో మద్దతు ఇచ్చారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని ప్రవీణ్ కె.బంగారి అద్భుతంగా హ్యాండిల్ చేశారు. ఈ సినిమాలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విజువల్స్ అలాగే కథనం పరంగా 'శంభాల' సినిమా ఒక మిస్టికల్ ఎక్స్‌పీరియెన్స్‌గా ఉండబోతుందని యూనిట్ చెబుతోంది. హిందూ పురాణాల నుంచి తీసుకున్న కొన్ని అంశాలను ఆధునిక థ్రిల్లర్ రూపంలో చూపించబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమాను అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో నిర్మిస్తున్నారు. ఓవర్‌సీస్ మార్కెట్‌లో ఈ సినిమాపై విపరీతమైన క్రేజ్ ఉండటంతో థియేట్రికల్, ఓటీటీ రైట్స్ విషయంలో పోటీ నెలకొంది. ఇప్పటికే టీజర్‌కు వచ్చిన స్పందనను బట్టి చూస్తే, విడుదల తర్వాత సినిమాకు భారీ ఓపెనింగ్స్ రావడం ఖాయం. ఒకసారి విడుదల తేదీ అధికారికంగా వచ్చాక, ప్రమోషన్స్ మరింత బలంగా జరగనున్నట్లు మేకర్స్ చెబుతున్నారు.

# అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు, సూపర్ లగ్జరీ బస్‌లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలి

## - ఆర్.టి.సి.జిల్లా రవాణా కార్యాలయ ఏ.ఓ. ఎన్.వెంకటేశ్వరరావుకి సిద్దార్ధ సోషల్ సర్వీస్ & కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** స్థానిక సిద్దార్ధ సోషల్ సర్వీస్ & కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యములో జిల్లా ప్రధాన కేంద్రం అనకాపల్లి జిల్లాగా ఏర్పడి 5 సంవత్సరములుగా వస్తున్నా, జి.వి.ఎమ్.సి.లో అనకాపల్లి విలీనమై 12 సంవత్సరములు పూర్తి అయినా గాని అనకాపల్లి ఆర్.టి.సి.బస్ స్టేషన్ మాత్రం ఏ విధమైన అభివృద్ధికి నోచుకోక బస్ ప్రయాణీకులకు కావలసిన మౌలిక సౌకర్యంలకు నోచుకోక పూర్తి శిథిలావస్థలో నుండటం, వర్షము పడితే బస్ స్టేషన్ స్లాబుల నుండి నీరు లీకేజీ గావటం, స్టేషన్ చుట్టూ వర్షం నీరు చేరి బురద మట్టితో ప్రయాణీకులు ఇబ్బందులు పడటం, బస్ స్టేషన్ ఆవల ప్రాంతం మురుగు నీరు చేరి దుర్వాసనతో ప్రయాణీకులు ఇబ్బందులు పడటం, త్రాగునీటి ప్రాంతం వద్ద శుభ్రత లేకపోవడం, బస్ స్టేషన్ వద్ద గల సులబ్ కాంప్లెక్సులు అపరిశుభ్రంగా ఉండటము, బస్ ప్రయాణీకులకు కావలసినన్ని కుర్చీలు లేకపోవడము, తగినన్ని ఫ్యాన్‌లు లేకపోవడం, అలాగే ప్రయాణీకుల వినోద సౌకర్యంలకై ఉండవలసిన టి.వి.లు అస్సలు లేకపోవడం, పచ్చదనం, పరిశుభ్రత, లేకపోవడం, పారిశుద్ధ్య నిర్వహణా లోపాల వంటి ఇత్యాది అనేక సమస్యలకు నిలయముగా అనకాపల్లి బస్ స్టేషన్ ఉండటం మరీ ముఖ్యంగా అనకాపల్లి బస్ స్టేషన్‌కు ఎక్స్‌ప్రెస్ బస్‌లు, సూపర్ లగ్జరీ బస్‌లకు ఇతర అన్ని ఎక్స్‌ప్రెస్ బస్‌లకు హాల్టింగ్ సౌలభ్యం కల్పించేలా, అన్ని రకాల ఆర్.టి.సి. బస్సులు బస్ స్టేషన్‌కు వచ్చి వెళ్లేలా తగు చర్యలు చేపట్టి జిల్లాలో గల ఆర్.టి.సి.బస్ ప్రయాణీకుల అవసరాలను గుర్తించి ఈ పై సమస్యలు పరిష్కరించాలని ఆర్.టి.సి. జిల్లా రవాణా అధికారి వి.ప్రవీణకి విజ్ఞప్తి చేస్తు కార్యాలయ ఏ.ఓ. ఎన్.వెంకటేశ్వరరావుకి సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూషణం తమ సంస్థ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందజేసి ఈ సమస్యల పరిష్కారం కోసం తమ ఉన్నతాధికారుల దృష్టి లోనికి తీసుకు వెళ్లి ఈ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఏ.ఓ. వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారని బల్లా నాగభూషణము తెలియజేశారు. ఈ సందర్భముగా బల్లా నాగభూషణం మాట్లాడుతూ ఈ విషయముపై జిల్లా కలెక్టర్ కె.విజయ క్రిష్ణన్ ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.ఎమ్.డి. ద్వారకా తిరుమలరావు, ఆర్.టి.సి.ఉన్నతాధికారులు తక్షణమే ఈ పై సమస్యలపై స్పందించి తగు చర్యలు చేపట్టి ఈ సమస్యలను పరిష్కరించాలని బల్లా నాగభూషణం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో సిద్దార్ధ అసోసియేషన్ కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, ఉపాధ్యక్షులు పట్నాల కృష్ణ మోహన్, కార్యవర్గ సభ్యులు కొత్తూర్తి రామారావు, బొడ్డు సోమరాజు, అయ్యవరం రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# "చదువుల తల్లికి" అండగా హర్షవల్లి లయన్స్ క్లబ్

## - నిశ్చలమైన దానం, విద్యాదానం : లయన్ హారికాప్రసాద్



**శ్రీకాకుళం, (రాజధాని వార్తలు):** నిశ్చలమైన దానం, విద్యాదానమని, హర్షవల్లి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం వ్యవస్థాపకులు లయన్ హారికా ప్రసాద్ గురువారం అన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న జోషిత ప్రియకు చదువు నిమిత్తం పదివేల రూపాయల నగదుతోపాటు, పుస్తకాలు, అవసరమైన సామాగ్రిని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి కార్యాలయంలో లయన్ హారికాప్రసాద్ అందించి మాట్లాడుతూ అన్యుల పాలు కాక, నిత్యమై, నిర్మలమై, నిశ్చలమైన దానం, విద్యాదానమని, విద్యాదానం ఎప్పుడూ వృధాకాదన్నారు. చదువుకోవాలనే తపన ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తే, చదువుపై మక్కువ పెరుగుతుందని, పేద విద్యార్థుల చదువు కావాల్సిన అవసరాలను తీర్చటం ఒక బాధ్యతన్నారు. పాఠశాల, కళాశాల యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగులు వంటి అవసరాలను పేద విద్యార్థులు భరించలేకపోతున్నారని, అలాంటి పేద విద్యార్థులకు మా శక్తిమేరకు బాసటగా నిలుస్తామన్నారు. జోషిత ప్రియ బాగా చదువుతుందని, పేద విద్యార్థిని కావటంతో ప్రొత్సాహాన్నందించామని, హర్షవల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డా.మేడిశెట్టి.సత్యస్వరూప్ బృందంతో సేవలు విస్తృతం చేస్తామని ఆర్సీ లయన్ డా.కృష్ణ మోహన్, పూర్వపు జోన్ చైర్మన్ లయన్ శోభారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని జోషిత ప్రియ, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి సభ్యుల బృందం పాల్గొన్నారు.

# అగనంపూడి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పి.గోపీకృష్ణ అధ్వర్యంలో అభివృద్ధి పనులు పరిశీలించిన కూటమి నాయకులు









**అగనంపూడి, (రాజధాని వార్తలు):** అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో జరుగుచున్న అభివృద్ధి పనులను సూపర్డెంట్ డాక్టర్ పి గోపికృష్ణ ఆధ్వర్యంలో కుటమి నాయకులు ఆసుపత్రి నూతన భవనం నిర్మాణ పనులు ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న రోడ్డు మార్గాలు ఆసుపత్రి ప్రహరీ గోడ వెలుపల శిథిలమైన కాలువ పరిశీలించారు. అనంతరం డాక్టర్ పి గోపికృష్ణ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో కేజీహెచ్ ఆసుపత్రి తర్వాత అతి పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అగనంపూడి ఏరియా ఆసుపత్రి అని 100 పడకలకు తగ్గట్టు వైద్యులు, నర్సింగ్ స్టాప్ మరియు ఆసుపత్రి అనుబంధంగా హెూమియోపతి, ఆయుష్, ఐసిటిసి, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు వసతులు ఉన్నాయని నూతన భవనాలు దసరా కల్లా పూర్తి కావచ్చని అన్నారు. 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు, 85 వార్డు టిడిపి అధ్యక్షుడు కర్రి దశంద్ర, బిజెపి నాయకులు కోసూరి తాతారావు మాట్లాడుతూ 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అధికారంలో అప్పటి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక నియోజకవర్గ ప్రాంతంలో మరియు దీనికి అనుకొన్న నియోజకవర్గాల పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి 16 కోట్ల 50 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగినది. గత 5 సంవత్సరాల వైఎస్సార్సీపీ పాలనల్లో ఆసుపత్రి నిర్మాణ పనులు నత్తనడకన నడిచేయని నూతన కుటమీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆసపత్రి కాంట్రాక్టర్‌పై ఒత్తిడి చేసి త్వరగా పనులు చేపించడం జరుగుతుందని దసరా గల నూతన ఆసుపత్రి ప్రారంభం జరుగుతుందని అన్నారు. జననివాసాలకి అనుకొని, ఆసుపత్రి పేషెంట్స్‌కి ఇబ్బందిగా మరియు గర్భిణీ స్త్రీల ప్రస్తుత భవనాలకు దగ్గరలో మార్చురీ రూము నిర్మాణం వల్ల అందరూ భయాందోళనతో ఉన్నారని కావున ప్రజలకు ఇబ్బంది లేకుండా మార్చురీ రూము ఆసుపత్రి అవుట్ గెట్ రోడ్డు ప్రక్కన డిజైన్ మార్చి నిర్మానించాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే వాహనాలకు పార్కింగ్ కొరకు ఆసుపత్రి వెలుపల ఉన్న కాలువ జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టి దానిపై సెల్ఫ్‌లు వేసి ఆసుపత్రి గోడకి అనుకొని పార్కింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డి రవిరాజు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, విశాఖ పార్లమెంటరీ టిడిపి కార్యదర్శి గంతకోరు అప్పారావు, విశాఖ జిల్లా సీనియర్ టిడిపి నాయకులు డొక్కా రమేష్ పాల్గొన్నారు.

# శ్రీహరికి బాధ్యతలు అప్పగించడం ఆనందదాయకం





**మైలవరం, (రాజధాని వార్తలు):** జి. కొండూరు మండలం కుంట ముక్కల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సుఖవాసి శ్రీహరి మొదటి నుండి పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ బలోపేతానికి కారణమైన గొప్ప దయగల నాయకుడు, ఆపదలో ఉన్న వారికి తన వంతు సాయం చేస్తూ పార్టీలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నా వ్యక్తి, మైలవరం నియోజకవర్గం గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పార్టీలో శ్రీహరి పనితీరును గుర్తించి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఏ.సి.ఎస్) త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా సుఖవాసి శ్రీహరికి బాధ్యతలు అప్పగించడం ఆనందదాయకం. ఈ సందర్భంగా ఆయన గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# జోనల్ కమిషనర్‌కు బీజేపీ అభినందనలు



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం నుండి బదిలీపై అనకాపల్లి జోనల్ కమీషనర్ పదవి బాధ్యతలు స్వీకరించిన కె చక్రవర్తిని జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మీ ద్వారా ప్రజలుకు మెరుగైన సేవలు అందాలని కోరుకుంటున్నాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగమణి, అంబేద్కర్ మండల అధ్యక్షులు నరసింగ్ యాదవ్, అనకాపల్లి మండల జనరల్ సెక్రటరీ సేనాపతి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డాదిలో వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నారై హాస్పిటల్ వారి ఉచిత మెడికల్ క్యాంపు





**బుచ్చయ్య పేట, (రాజధాని వార్తలు):** ఎన్నారై హాస్పిటల్ వారిచే ఉచిత గుండె పరీక్షలు శంకర్ ఫౌండేషన్ వారిచే కంటి పరీక్షలు యొక్క ఉచిత మెడికల్ ద్వారా సుమారు 200 మందికి లబ్ది వడ్డాది గ్రామంలో గురువారం వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డీ సత్యారావు, ఎన్ ఆర్ ఐ కేర్, వై.నాయుడు, రాజు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ క్యాంపుకు వైజాగ్ ప్రముఖ హాస్పిటల్ అయిన ఎన్నారై హాస్పిటల్ వారిచే ఉచిత గుండె పరీక్షలు చేసి పరీక్షలు చేసుకున్న వారిలో ఏమైనా సమస్య ఉంటే వారికి హాస్పిటల్ తరఫున ఉచిత ఆపరేషన్ చేయిస్తానని చెప్పారు. అదేవిధంగా ఎంతోమంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచిత కంటి పరీక్షలు చేసే వారికి తగు మందులు ఇవ్వడం జరిగినది. పరీక్ష చేసుకున్న వారిలో ఏమైనా ఇబ్బంది ఉంటే హాస్పిటల్‌కి నేరుగా తీసుకుని వెళ్లి వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించి ఇంటికి క్షేమంగా పంపిస్తామని చెప్పడం జరిగినది.

ఈ ఉచిత మెడికల్ క్యాంపుకు వడ్డాది పరిసర ప్రాంత గ్రామాల నుండి సుమారు 200 మంది పేద ప్రజలు వచ్చి ఈ క్యాంపులు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఎన్నారై హాస్పిటల్ సిబ్బంది, శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డీ సత్యారావుని ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చేయాలని పేద ప్రజలకు అండగా నిలవాలని వారంతా కలిసి అభినందించారు.

# కుంటముక్కల బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

## - విద్యార్థుల సౌకర్యాలు పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీ షా





**ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరు, (రాజధాని వార్తలు):** మండలంలోని కుంటముక్కల బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలని జిల్లా కలెక్టర్ లక్ష్మి షా ఆకస్మికంగా తనిఖీ చేసారు. జే ఈ ఈ, నీట్‌లో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినిలతో ఆయన ముచ్చటించారు. కొద్ది రోజుల్లో నిపుణులను ఏర్పాటు చేసి మెరుగైన ర్యాంకులు సాధించేందుకు తోడ్పాటు ఇస్తానని విద్యార్థులకి కలెక్టర్ హామీ ఇచ్చారు.

పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంట గదు లని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. అత్యు త్తమ నాణ్యమైన విద్యా ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని విద్యార్థులకి కలెక్టర్ సూచించారు.

# అయోధ్య జిల్లాలోని ఉత్తమ కోఆపరేటివ్ పద్ధతులను అధ్యయనం చేసిన డిసిసిబి చైర్మన్లు



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన 13 జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల చైర్మన్లుతో విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య డీసీసీబీలను సందర్శించారు. సహకార రంగంలో అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం, వాటి అమలులో విజయవంతమైన మార్గాలను తెలుసుకోవడం ప్రధాన ఉద్దేశంగా ఈ సందర్శన కొనసాగింది. బలహీన స్థితి నుండి విజయవంతమైన ప్రదర్శన వరకు అయోధ్య డీసీసీబీ మార్గయాత్ర సంస్థ ఒకప్పుడు పెద్ద మొత్తంలో నష్టాలను మూటగట్టుకున్నప్పటికీ, క్రమంగా ప్రభుత్వ సహకారం, పర్యవేక్షణలో లోపములు దిద్దుబాటు, బోర్డు మరియు నిర్వాహకుల చిత్తశుద్ధి సహా పలు పారదర్శక విధానాల పాటించటం వల్ల నష్టాల నుండి బయట పడింది. ఈ ప్రగతికి తోడ్పడిన ముఖ్య అంశాలు ఈ సందర్శనలో చైర్మన్లకు వివరించారు. ఆర్థిక పునరుద్ధరణకు స్వతంత్ర ప్రణాళిక రూపొందించడం, ఆదాయ మార్గాలను విస్తరించడం, సంక్షేమ పథకాలను వినియోగదారులకు సమర్థంగా చేరవేయడం, ప్రభుత్వ సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునరుద్ధరణకు తగిన నిధుల వినియోగం. ప్రతినిధులు ప్రభుత్వ మద్దతుతో పిఏసిఎస్ బలోపేతంపై ప్రత్యేకంగా అవగాహన పొందారు.

# ఎవరి అండదండలతో దశాబ్దాల చరిత్ర గల చెట్లు నరికివేత





**చిలకలూరిపేట, (రాజధాని వార్తలు):** మానవ మనుగడ, సర్వజీవుల సుఖజీవనానికి వృక్షసంపదను రక్షించాలని వేదాలు, పురాణాలు ఘోషిస్తున్నాయి. వృక్షాలను దేవతలుగా పూజించి, ఆదరించే సంస్కృతి మనది. 'వృక్షో రక్షతి రక్షితః' అన్న వేదసూక్తి అందరూ అర్థం చేసుకొని చిన్నతనం నుంచే మొక్కలు, చెట్ల పెంపకం గురించి అవగాహన కల్పిస్తూ ప్రకృతి రక్షణకు పూనుకుంటున్నాం. మరోవైపు ప్రభుత్వం మొక్కలు నాటండి..చెట్లను పరిరక్షించండి అంటూ చెట్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుంటే ఓ ప్రభుత్వాధికారి చెట్లను నరకండి.. వాటిని తొలగించండి అంటూ ఇందుకు విరుద్ధమైన నినాదంలో ముందుకు సాగటం విశేషం.

**దశాబ్దాల చరిత్ర గల చెట్లుపై వేటు**

చిలకలూరిపేట పాత మార్కెట్ యార్డులో దశాబ్దాల చరిత్ర గల పెద్ద చెట్లు ఉంటాయి. వివిధ కార్యక్రమాల నిమిత్తం యార్డుకు వచ్చిన రైతులు, సందర్శకులు ఈ చెట్ల నీడనే సేదతీరేవారు. ప్రభుత్వాలు మారినా, వివిధ పాలక వర్గాలు ఏర్పాటైనా చెట్ల ప్రాముఖ్యత తెలిసిన వారు చెట్ల జోలికివెళ్లలేదు. ఎండాకాలంలో చెట్ల వల్ల ఈ ప్రాంగణంలో ఉన్న పలు కార్యాలయాలకు ప్రకృతి గాలి అందేది. ఇంతటి ప్రాముఖ్యం గల చెట్లను మార్కెట్ ముఖ్య కార్యదర్శి ఒక్క నోటి మాటతో వేటు వేశారు.

**అక్రమంగా కలప తరలింపు**

దశాబ్దాల చరిత్ర గల సుమారు 20పచ్చని చెట్లను నామ రూపాలు లేకుండా చేసేశాడు. ఇలా ఎందుకు చేస్తున్నావని అడిగితే మార్కెట్ యార్డులో పలు భవనాలపై చెట్లు వాలి వాటికి ప్రమాదంగా మారాయని సమాధానం చెబుతున్నాడు. భవనాలపై చెట్ల కొమ్మలు వాలి ఉంటే కొమ్మలు నరికి వేయాలి కాని చెట్లను నరికివేయడం వెనుక ఉన్న కుటంత్రం ఏమిటో విచారణలో గాని తెలియదు. మరోక విషయం ఏమిటంటే చెట్ల నరికివేత విషయం ఉన్నతాధికారులకు నివేదించారా.. కనీసం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి అయినా తీసుకువెళ్లారా..? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావల్సి ఉంది.

ఎవరి ప్రమేయంతో చెట్లను నరికి వేశారన్న విషయంపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు చెట్లను నరికిన తరవాత వాటిని ఎక్కడకి చేర్చారంటే కూడా వారు చెట్లను నరికారని, ఉచితంగానే చెట్ల కలపను వారినే తీసుకొని వెళ్లాలని తానే చెప్పానని సమాధానం చెప్పటం తనది కాని వాటిని ఉచితంగా అందజేసే ఉదారత స్పష్టమౌతుంది. దశాబ్దాల చరిత్ర ఉన్న చెట్లను తొలగింపుకు ఎందుకు నిర్ణయించారు..? కలపను అక్రమంగా ఎందుకు తరలించారు..? ఇందంతా ఎవరికి సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ఎందుకు చేశారు..? అన్న ప్రశ్నలకు ఈ అధికారి సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని వృక్ష ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# "అశోక్ గజపతిరాజు"కు డాక్టర్ దుర్గాప్రసాద్ అభినందనలు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజునకు గజపతినగరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ బుధవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అశోక్ గజపతిరాజు గొప్ప వ్యక్తిత్వం, నిబద్ధత గల రాజకీయ నాయకుడు అని ఈ సందర్భంగా అన్నారు. అశోక్ గజపతిరాజులాంటి రాజకీయ నాయకులు చాలా అరుదుగా కనిపిస్తారన్నారు.

# అన్నదాత సుఖీభవకు 2,260 మంది రైతుల దరఖాస్తులు తిరస్కరణ

## - తప్పులు సరి చేసుకుని తక్షణమే మరల దరఖాస్తు చేసుకోవాలి



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** అన్నదాత సుఖీభవకి సంబంధించి 2260 మంది రైతుల దరఖాస్తులు వివిధ కారణాలు వల్ల తిరస్కరణకు గురయ్యాయని, తప్పులు సరి చేసుకొని తక్షణమే మరలా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, తాసిల్దార్ బి.రత్నకుమార్ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ లాగిన్‌లో భూమికి ఆధార్ తప్పుగా లింక్ కావడం, పోతి కేసులు (మ్యుటేషన్), గ్రామ, వార్డు సచివాలయలో మ్యాపింగ్ తప్పుగా అయినవి 2260 ఉన్నాయన్నారు. తిరస్కరణకు గురైన రైతుల జాబితాలు బుధవారం తమకు అందజేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో వీఆర్వోలకు, వ్యవసాయ సహాయకులకు కూడా ఈ జాబితా అందజేసి నట్లు తెలిపారు. ఈ జాబితాలో గల రైతులు తమ తమ గ్రామాలలో గల సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వద్ద దరఖాస్తు చేసుకుని, వీఆర్వోల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. సచివాలయంలో పరిష్కరించబడిన అనంతరం రైతులు రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి గ్రీవెన్స్ మాడ్యూల్స్‌లో నమోదు చేసుకుంటే అర్హత ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది అని పేర్కొన్నారు. ఈ నెల 20వ తారీఖున అన్నదాత సుఖీభవ సొమ్ము ప్రభుత్వం జమ చేసే అవకాశం ఉన్నందున, అర్హత ఉన్న రైతులు తొందరగా ఈ ప్రక్రియను అనుసరించాలన్నారు.

# రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్ళ చోరీకి పాల్పడిన నిందితులు అరెస్టు: విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపిఎస్

**- అరెస్టు కాబడిన నిందితుడి నుండి 11 రాయల్ ఎన్ఫీల్డ్, రెండు యమహా మోటారు సైకిళ్ళను రికవరీ చేసినట్లుగా వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ - నిందితుడు ఉప్పడాల రాము అలియాస్ డిజేపై ఇప్పటికే 1వ పట్టణ పోలీసు స్టేషనులో సస్పెక్ట్ షీటు ఉన్నట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ - దొంగిలించిన మోటారు సైకిళ్ళను -2 సహకారంతో ఇతరులకు విక్రయించినట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ**






**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం 1వ పట్టణ, 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకి ళ్ళను అపహరించిన పాత నేరస్థుడు (ఎ-1) విజయనగరం పట్టణం, వి.టి.అగ్రహారం, బిసి కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పడాల రాము అలియాస్ డిజేను, దొంగిలించిన మోటారు సైకిళ్ళను విక్రయించడంలో సహాయపడిన (ఎ-2) ఆమదాలవలస మండలం ముద్దాడపేటకు చెందిన ముద్దాడ నవీన్ అలియాస్ టైసన్ (19సం.లు)ను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 11రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్లను, 2 యమహా ఆర్ 15 మోటారు సైకిళ్ళను రికవరీ చేసినట్లుగా 1వ పట్టణ పోలీసు స్టేషనులో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరా లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 16న వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ విజయనగరం 1వ, 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్ళు చోరీకి గురవుతున్నాయని, వీటికి కారకులైన వారిని అరెస్టు చేసేందుకు నిఘా పెట్టామన్నారు. ఇందులో భాగంగా 1వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో సస్పెక్ట్ షీటు కలిగిన తోటపాలెం, వైఎస్ఆర్ నగర్కు చెంది, ప్రస్తుతం విటి అగ్రహారం బిసి కాలనీలో నివాసం ఉంటున్న (ఎ-1) ఉప్పడాల రాము అలియాస్ డిజేను అరెస్టు చేసామన్నారు. గతంలో కూడా ఉప్పడాల రాము అలియాస్ డిజే పై బైకు చోరీలకు పాల్పడినట్లుగా పలు కేసులున్నాయన్నారు. నిందితుడు రాము ఇటీవల జైలు నుండి విడుదలైన తరువాత మళ్ళీ బైకు చోరీలకు పాల్పడ్డారన్నారు.

ఎ-1 ఉప్పడాల రాము వద్ద నుండి 7 మోటారు సైకిళ్ళను, ఎ-2 ముద్దాడ నవీన్ వద్ద నుండి 6 మోటారు సైకిళ్ళను రికవరీ చేసామన్నారు. రికవరీ చేసిన మోటారు సైకి ళ్ళు విలువ రూ. 26 లక్షలు ఉంటుందన్నారు. ఉప్పడాల రాము చోరీ చేసిన మోటారు సైకిళ్ళను శ్రీకాకుళం జిల్లా ఆముదావ లసకు తీసుకొని వెళ్ళి, అక్కడ ఎ-2 ముద్దాడ నవీన్ సహకారంతో విక్రయించే వాడన్నారు. 1వ పట్టణ పోలీసు స్టేషనుకు చెందిన 10 కేసుల్లో 8 రాయల్ ఎన్ఫీల్డ్, 2 యమహా ఆర్ 15 బైకులు కాగా, 2వ పట్టణ పోలీసు స్టేషనుకు చెందిన మూడు కేసుల్లో మూడు రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిళ్ళు ఉన్నాయన్నారు. వీటిని కోర్టు ఆదేశాలతో బాధితులకు తిరిగి అందించేందుకు చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎ-1 ఉప్పడాల రాము అలియాస్ డిజేను ఆర్టీసి కాంప్లెక్సు వద్ద రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిలుతో అరెస్టు చేసినట్లు, విచారణలో అతడు ఇచ్చిన సమాచారంతో మిగిలిన బైకులను, ఎ-2 ముద్దాడ నవీన్‌ను అరెస్టు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి ఆధ్వర్యంలో పని చేసిన 1వ పట్టణ ఎస్ఐ సురేంద్ర నాయుడు, హెచ్సీ ఎ.రమణారావు, కానిస్టేబుళ్ళు ఎన్. గౌరీశంకర్, పి.శివశంకర్, టి.శ్రీనివాస్, పి.మంజులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు.

# కంటోన్మెంట్ వాటర్ ట్యాంక్ వద్ద కార్మికుల నిరసన







**విజయనగరం, (రాజధాని వార్తలు):** మున్సిపల్ ఇంజనీరింగ్ & నాన్ పీహెచ్ కార్మికులందరికీ బేసిక్ వేతనం 21000, టెక్నికల్ వేత నం 24,500 చెల్లించాలని, థర్డ్ పార్టీ కార్మికులకు ఆప్కాస్ జీతాలు పదో తేదీలోపు ఇవ్వాలని, సమ్మె ఒప్పంద జీవోలు, ఖాళీలు భర్తీ చేయాలను కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు మద్దతుగా కంటోన్మెంట్ వాటర్ సప్లై ట్యాంక్ వద్ద ఈరోజు ఉదయం 11 గంటల నుంచి 12:00 వరకు ఇంజనీరింగ్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు చిన్న, ఆదినారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంచి జరుగుతుందనీ ఆశించామని, సంవత్సర కాలం పూర్తయిన నేటికీ జీతాల పెంపుపై నేటికి స్పష్టమైన ప్రకటన ఇవ్వలేదని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా జులై 12 అర్ధరాత్రి నుంచి సమ్మె జరుగుతుందని, విజయనగరంలో ఆ సమ్మెకు మద్దతుగా నిరసన బ్యాడ్జీలు ధరించుకొని విధులకు హాజరవుతున్నామని, ప్రభుత్వం స్పందించకపోతే ఇక్కడ కూడా సమ్మెకు వెళ్తామని తెలిపారు. ప్రస్తుత ధరల్లో 11000 13000, 15000లతో ఎలా బతకాలని ప్రశ్నించారు. థర్డ్ పార్టీ కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ కార్మికుని వాటర్‌తో సమానంగా యాజమాన్యం వాటా కూడా చెల్లించాలని, ఈఎస్ఐ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ స్ట్రీట్ లైట్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీసం ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ టెండర్లలో థర్డ్ పార్టీ కార్మికులకు ఆప్కాస్ జీతాలు చెల్లించే విధంగా కోడ్ చేయాలని, పదవ తేదీలోపు జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాంబాబు, గౌరీ, రమేషు పాల్గొన్నారు.

# అశోక్ గజపతిరాజును కలిసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు







**విజయనగరం, (రాజధాని వార్తలు):** గోవా గవర్నర్‌గా నియమితులైన మాన్సాస్ చైర్మెన్, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుకి, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అభినలు తెలిపారు. ఆయన బుధవారం జిల్లాకు వచ్చి అశోక్‌ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అశోక్ గజపతి గొప్పదనాన్ని కొనియాడారు. నీతికి, నిజాయితీకి, నిరాడంబరతకు అశోక్ మారుపేరని పేర్కొన్నారు. గవర్నర్ పదవికి అశోక్ వన్నె తెస్తారని అన్నారు. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు కూడా ఉన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబంధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688899
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# రౌడీ షీటర్ నుండి రక్షణ కల్పించాలి

## - రైస్ మాఫియా డాన్ పచ్చిగోళ్ళ కృష్ణమూర్తిపై చర్యలు తీసుకోవాలి
## - పోలీస్ కమిషనర్‌ను కలిసిన జర్నలిస్టుల సంఘాల జేఏసీ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** గాజువాక ప్రాంతం పిడిఎస్ రైస్ మాఫియా డాన్ అని పిలవబడే పచ్చిగోళ్ళ కృష్ణమూర్తి నుండి నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ కొయిలాడ పరుశురాంకు, అతని కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, అతని నుండి రక్షణ కల్పించాలని జర్నలిస్టుల సంఘాల ఐక్యవేదిక నాయకులు గురువారం విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా కంటకంగా మారిన పచ్చిగోళ్ళ కృష్ణమూర్తి అనేక అక్రమాలకు పాల్పడుతుంటాడని దానిపై వార్తలు ప్రచురించడంతో కక్షగట్టి గతంలో పరశురామ్‌పై హత్యాయత్నానికి ప్రయత్నించాడని కమిషనర్ కు తెలిపారు. ఆ సందర్భంగా గాజువాక పోలీసులు కృష్ణమూర్తి అతని కుమారుడిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ కేసు హియరింగ్ కు వచ్చిన పిదప ఆ కేసును ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో మర్డర్ చేస్తానని పరశురామ్ పై బెదిరింపులకు పాల్పడ్డాడని ఈ సందర్భంగా కమిషనర్ కు తెలియజేశారు.గాజువాకలో కృష్ణమూర్తికి రౌడీ షీట్ ఉన్నందున అతను బారి నుండి పరశురామ్ కు, అతని కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పందించి గాజువాక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇనిస్పెక్టర్ కు కృష్ణమూర్తి పై బైండోవర్ కట్టి దర్యాప్తు చేయమని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కే రాము మాట్లాడుతూ పచ్చి గొల్ల కృష్ణమూర్తి రైస్ మాఫియా పై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు కాకినాడలోను పేదల బియ్యం అక్రమ రవాణా చేసిన కారణంగా అతనిపై పిడిఎఫ్ పెట్టి నగర బహిష్కరణ చేశారని గుర్తు చేశారు అదేవిధంగా అతనిపై పీడియట్టు నమోదు చేసి నగర బహిష్కరణ చేయాలని కోరారు లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రత్యేక దృష్టి సారించి కాకినాడలోను, విశాఖపట్నం లోనూ షిప్పులను సైతం తనిఖీలు నిర్వహించిన సందర్భం ఉందన్నారు. అక్రమాలను వెలుగుతీస్తున్న మీడియా ప్రతినిధులపై దాడుల నివారణకు గతంలో మాదిరిగానే దాడుల నివారణ కమిటీలు వేసి వారికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొయిలాడ, పరశురామ్, జాప్ జిల్లా అధ్యక్షుడు కె.ఎం.కీర్తన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.కమల్ కుమార్, ఆరిలోవ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి రామరాజు, సీనియర్ జర్నలిస్ట్ గోగుల శ్రీనివాసరావు, ఎపియుడబ్ల్యూజే నాయకులు చంద్రమోహన్, హరినాథ్, నారాయణరావు, సామ్నా జిల్లా అధ్యక్షుడు కృష్ణ కిషోర్, ఎం. శ్రీహరి,సన్నీ, కోటి, సతీష్, రాజు, శివ, శివకుమార్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ అధ్యక్షులు నియామకం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండల పరి ధిలో పీఏసీఎస్ అధ్యక్షులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దానిలో భాగంగా సామర్లకోట పి ఎ సి ఎస్ అధ్యక్షుడిగా పైణ్ణి శ్రీనివాసరావు, ఉండూరు పీఏసీఎస్ అధ్యక్షు డిగా బచ్చల వెంకటరమణ, జి మేడపాడు పీఏసీఎస్ అధ్యక్షుడిగా పాలకుర్తి వీర భావన్నారాయణ (రవిబాబు), నవర పీఏసీఎస్ అధ్యక్షుడిగా నాగనబోయిన చంటిబాబు లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నూతన పి ఎ సి ఎస్ అధ్యక్షులను ఎమ్మెల్యే చినరాజప్ప, కూటమి నాయకులు అభినందించారు.

# నేడు బహుమతులు ప్రధానం

**విజయవాడ, (రాజధాని వార్తలు):** గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ గణాంక కార్యాలయం. దేశవ్యాప్తంగా సమగ్రమైన పెద్ద ఎత్తున సర్వేలను నిర్వహిస్తుంది. మరియు వివిధ సామాజిక ఆర్థిక పారామితులపై బలమైన డేటాబేస్ను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రణాళిక మరియు విధాన రూపకల్పనలో సహాయపడుతుంది. ఈ మైలురాయిని గుర్తుచేసుకునేందుకు, NSO తన 75వ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకుంటున్న తరుణంలో, రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీ ANVESHA 2.0, 18.07.2025న ఉదయం 10:00 గంటలకు విజయవాడలోని మారిస్ స్టెల్లా కళాశాలలోని ఫ్రాన్సిస్ బ్లాక్ ఆడిటోరియంలో జరగనుంది. దీనికి సంబంధించి, 44 కళాశాలల నుండి సుమారు 2800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

షార్ట్ లిస్ట్ చేయబడిన 10 కళాశాలలకు క్విజ్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. విజేతలకు 1వ బహుమతికి 10,000, రెండవ బహుమతికి 6,000 మరియు 3వ బహుమతి విజేతకు 4,000 నగదు బహుమతులు అందజేయబడతాయి. విజేతలకు సర్టిఫికెట్లు మరియు పతకం కూడా అందజేయబడతాయి. ఈ కార్యక్రమాన్ని డి.సతీష్. ఐఎస్ఎస్. డిప్యూటీ డైరెక్టర్ జనరల్, జాతీయ గణాంకాల కార్యాలయం విజయవాడ మరియు కడప. బి.గోపాల్, డైరెక్టర్, ఆర్థిక శాస్త్రం మరియు గణాంకాల డైరెక్టరేట్ ఆంధ్రప్రదేశ్ కూడా ప్రారంభ సమావేశంలో అతిథిగా పాల్గొంటారు.

# సుపరిపాలనలో భాగంగా చిట్టమూరులో పర్యటించిన ఎమ్మెల్యే పాశం సునీల్



**చిట్టమూరు, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ చిట్టమూరు మండలానికి సుపరిపాలనలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పర్యటించారు. ఆయన రాకతో చిట్టమూరు మండలం నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు అనంతరం ముందుగా చిట్టమూరులో ఉన్న శివాలయాన్ని దర్శించుకున్నారు. తరవాత ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు చిట్టమూరు మండలం నాయకులందరూ పోలమాలలు శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఒకేసారి మూడు బస్సుల ప్రారంభోత్సవంలో పాల్గొని రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ చిట్టమూరు మండలం నాయకులు గతంలో చిట్టమూరు మండలం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు లేక ప్రయాణించడం చాలా ఇబ్బందికరంగా ఉంది అని నాకు తెలియడంతో దాని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక దృష్టి ఉంచి అధికారులతో మాట్లాడి వాకాడు నుంచి మల్లం వయా పూలతోట మీదుగా చెన్నైకి వెళ్లేందుకు నూతన బస్సు మరియు మల్లాం నుంచి తిరుపతికి వెళ్లే నూతన బస్సు, అలానే స్కూలుకు వెళ్లేందుకు పిల్లల కోసం కొక్కుపాలెం నుండి మల్లంకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను చిట్టమూరు ప్రాంతమైన శివాలయం ఆలయం నందు శివుని అనుగ్రహంతో బుధవారం బస్సుల ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది అన్నారు. అలానే పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరు పార్టీ ఎప్పుడు మంచే చేస్తుంది అని అందులో భాగంగానే ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్లకు గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈరోజు నేను భారీ బహిరంగ మీ ముందు ఇంతటి హోదాలో మాట్లాడుతున్నాను అంటే మీ అందరి ఆశీస్సులు నాకు ఓట్లు వేసి రుణపడ్డారు అని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు కుటుంబం పార్టీ కోసం ఎల్లవేళలా కష్టపడి పనిచేస్తున్నా రని మండలంలో ఉన్న నాయకులు కూడా మంచి సపోర్టు అంది స్తున్నారని అన్నారు. మీ సహకారానికి ఇలాంటి మరెన్నో పనులు ముందుండే చేపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండలం అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan